

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 21-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 105 రూ॥ 6.00


# వీసా, మాస్టర్ కార్డుల హవాలకు యూపీఐ అడ్డుకట్ట!!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- రూపే కార్డు ప్రవేశంతో దేశంలో మార్కెట్ కోల్పోయిన వీసా, మాస్టర్ కార్డులు
- పది దేశాల్లో యూపీఐకి అనుమతి

















- యూపీఐ వెసులుబాటున్న దేశాల్లో పెరిగిన పర్యాటక ఆదాయం
- ఫ్రాన్స్‌లో ఏకంగా 40 శాతం పెరిగిన టూరిస్ట్ ఆదాయం
- యూపీఐని సానుకూలంగా చూస్తున్న దేశాలు
- ఈ ఏడాది చివరి నాటికి మరో ఐదారు దేశాల్లో యూపీఐకు అనుమతి
- వచ్చే ఐదేళ్లలో మరో 20 దేశాల్లో యూపీఐ అనుమతి లక్ష్యం
- యూపీఐ అనుమతితో పర్యాటకులకు సౌకర్యం
- పెద్దమొత్తంలో నగదు తీసుకెళ్లాల్సిన పనిలేదు
- కరెన్సీ మార్పిడి తలనొప్పులు లేవు
- యూపీఏ చెల్లింపులతో స్వయంచాలితంగా కరెన్సీ మార్పిడి
- త్వరలోనే ముగియనున్న కార్డుల యుగం
- భవిష్యత్తులో డిజిటల్‌గా మారనున్న క్రెడిట్ కార్డు

హైదరాబాద్, నేటిధాత్రి:
భారతదేశంలో రూపే, యుపిఐ వ్యవస్థల వేగవంతమైన వఅద్ధి కారణంగా మార్కెట్ వాటా గణనీయంగా తగ్గడంతో వీసా, మాస్టర్‌కార్డ్‌ల హవా మనదేశంలో మసకబారుతున్నది. గతంలో డెబి ట్, క్రెడిట్ కార్డ్ మార్కెట్‌లో దాదాపు 100% ఆధిపత్యం చలాయించిన ఈ అంతర్జాతీయ సంస్థలు, ఇప్పుడు భారత్‌లో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నాయి. వ్యాపారులు వీసా, మాస్టర్‌కార్డ్ స్వైపింగ్ మిషన్లు వాడినప్పుడు ప్రతి లావాదేవీపై 1% నుండి 2% వరకు మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) రుసుము చెల్లించాల్సి వచ్చేది. ప్రభుత్వం యూపీఐ లావాదేవీలపై సున్నా ఎండీఆర్ నిబంధన తీసుకురావడంతో వ్యాపారులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా డ బ్బులు అందుతున్నాయి. అంతకుముందు చిన్న బడ్డీ కొట్లు, కిరాణా దుకాణాలు, కూరగాయల వ్యాపారులు ఖరీదైన స్వైపింగ్ మిషన్లను కొనుగోలు చేయలేకపోయేవారు.కానీ ఇప్పుడు కేవలం ఒక ఉచిత క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఉంటే సరిపోవడంతో స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి చిన్న వ్యాపారి యూపీఐ ద్వారా పేమెంట్లు తీసుకోవడం ప్రారంభించారు. కస్టమర్లు బయటకు వెళ్ళినప్పుడు కార్డులు మర్చిపోవడం, పిన్ నంబర్ గుర్తుండకపోవడం, ఓటీపీ ఆలస్యం కావడం వంటి ఇబ్బందులు ఉండేవి. జేబులో పర్స్ లేకపోయినా, కేవలం మొబైల్ ఫోన్ ఉంటే చాలు. ఒకే క్లిక్‌తో క్షణా ల్లో నేరుగా బ్యాంక్ ఖాతా నుండి డబ్బులు బదిలీ అవుతున్నాయి.దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం దేశీయ పేమెంట్ నెట్‌వర్క్ అయిన 'రూపే' కార్డులను విపరీతంగా ప్రోత్సహించింది. జనధన్ ఖాతాదారులందరికీ ఉ చితంగా రూపే డెబిట్ కార్డులను అందిం చారు.దీనివల్ల వీసా, మాస్టర్‌కార్డ్ జారీ చేసే కొత్త కార్డుల సంఖ్య భారీగా పడిపోయింది. గతంలో కేవలం వీసా, మాస్టర్‌కార్డ్‌లు మాత్రమే క్రెడిట్ కార్డ్ విభాగంలో ఏకఛత్రాధిపత్యం వహించేవి. ఇప్పుడు రూపే క్రెడిట్ కార్డులను నేరుగా యూపీఐకి లింక్ చేసి వాడుకునే సదుపాయం రావడం వీసా, మాస్టర్‌కార్డ్ మార్కెట్‌కు పెద్ద దెబ్బగా మారింది. ఈ విధంగా, సాంకేతిక సౌలభ్యం, ప్రభుత్వ ఉచిత విధానాల కలయికతో యూపీఐ, అంతర్జాతీయ కార్డ్ సంస్థల మార్కెట్‌ను దాదాపు అధిగమించింది.

## విదేశాల్లో యూపీఐ

భారతదేశానికి చెందిన ప్రతిష్టాత్మక యూపీఐ చెల్లింపుల వ్యవస్థ అంతర్జాతీయంగా వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 10 దేశాలలో భారతీయ పర్యాటకులు,ప్రవాసులు నేరు గా యూపీఐ క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి సులభంగా చెల్లింపులు చేయవచ్చు. భారతదేశం వెలుపల భీమ్ యూపీఐ క్యూఆర్ కోడ్‌లను అధికారికంగా అంగీకరించిన మొట్టమొదటి దేశం భూటాన్! నేపాల్‌లో దాదాపు అన్ని రకాల కిరాణా దుకాణాలు, పర్యాటక ప్రదేశాలలో భారతీ య యూపీఐ యాప్‌ల ద్వారా చెల్లింపులు చేయవచ్చు. యూఏఈలోని దుబాయ్ మరియు మిగతా ఎమిరేట్స్‌లోని ప్రధాన మాల్స్, సూపర్‌మార్కెట్లు (లూలూ హైపర్ మార్కెట్ వంటివి) మరి యు విమానాశ్రయాలలో యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. భారతదేశ యూపీఐ, సింగపూర్ యొక్క 'పేనౌ' వ్యవస్థలను అనుసంధానించడం ద్వారా అక్కడ సులభంగా లావాదేవీలు జరుపుకోవచ్చు. యూరోప్‌లో యూపీఐని అంగీకరించిన మొట్టమొదటి దేశం ఫ్రాన్స్. ప్రస్తుతం పారిస్‌లోని ప్రసిద్ధ ఈఫిల్ టవర్, ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాలలో యూపీఐ ద్వారా టిక్కె ట్లు, షాపింగ్ చెల్లింపులు చేయవచ్చు. శ్రీలంకలో ఇక్కడి 'లంకాక్యూఆర్' నెట్‌వర్క్ భాగస్వామ్యంతో పర్యాటకులు నేరుగా యూపీఐ వాడుకోవచ్చు. మారిషస్‌లోని రిటైల్ అవుట్‌లెట్లు, పర్యాటక కేంద్రాలలో స్థానిక బ్యాంక్ భాగస్వామ్యంతో యూపీఐ సేవలు లైవ్ చేశారు. ఖతార్ నేషనల్ బ్యాంక్ (క్యూఎన్‌బీ), ఖతార్ ఎయిర్‌వేస్ భాగస్వామ్యంతో ఎంపిక చేసిన వ్యాపార సంస్థలు మరియు ఎయిర్‌పోర్టులలో యూపీఐ చెల్లింపులు చేయవచ్చు. కంబోడియా జాతీయ క్యూఆర్ వ్యవస్థ 'కేహెచ్‌క్యూఆర్' నెట్‌వర్క్‌లోని దాదాపు 45 లక్షల వ్యాపార కేంద్రాలలో యూపీఐ చెల్లింపుల ను అనుమతిస్తున్నారు. గ్రీస్‌లోని యూరోబ్యాంక్ భాగస్వామ్యంతో ఇక్కడి పర్యాటక ప్రాంతాలైన ఏథెన్స్, శాంటోరిని వంటి ప్రదేశాలలో ఉన్న స్టోర్లలో యూపీఐ సేవలు ప్రారంభమయ్యాయి. ఇవి కాకుండా ఒమన్ , మలేషియా వంటి కొన్ని దేశాలలో నిర్దిష్ట భాగస్వామ్య నెట్‌వర్క్‌ల ద్వారా పరిమితంగా లేదా ప్రయోగాత్మక దశలో యూపీఐ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. అలా గే మాల్దీవులు, జపాన్ వంటి మరికొన్ని దేశాలతో కూడా భారత ప్రభుత్వం త్వరలోనే యూపీఐ సేవలను ప్రారంభించేందుకు ఒప్పందాలు చేసుకుంది. 2026 చివరి నాటికి మరో 4 నుండి 6 దేశాలలో యూపీఐ సేవలు పూర్తిగా అందుబాటులోకి రానున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం, రాబోయే ఐదేళ్లలో 20 కి పైగా దేశాలలో యూపీఐని పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా భారత్ పనిచేస్తోంది. కేవలం యూపీఐ మా త్రమే కాకుండా డిజిటల్ గవర్నెన్స్, ఆధార్, ఈ-సంజీవని మరియు డిజిటల్ చెల్లింపుల వంటి మౌలిక సదుపాయాలను పంచుకోవడానికి భారతదేశం ఇప్పటికే మొత్తం 23 దేశాలతో అవగా హన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇటీవలి ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా డిజిటల్ చెల్లింపుల స హకారం కోసం ఇజ్రాయెల్ కూడా యూపీఐ వైపు మొగ్గు చూపింది. మలేసియాలో యూపీఐ సేవలను ప్రయోగాత్మకంగా పరీక్షించే ప్రక్రియ ప్రారంభమైంది. సైప్రస్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) విస్తరణలో భాగంగా ఈ దేశాలతోనూ భారత్ చర్చలు జరుపుతోంది. భారతీయ వి ద్యార్థులు మరియు వలసదారులు ఎక్కువగా ఉన్న యూకేలో కూడా యూపీఐని ప్రవేశపెట్టేందు కు ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి. గల్ఫ్ రీజియన్‌లో యూపీఐ పరిధిని మరింత పెంచడానికి సౌదీ అరేబియాతో చర్చలు పురోగతిలో ఉన్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జపాన్‌కు చెందిన ఐటీ దిగ్గజం ఎన్ టీటీ డీఏటీఏ తో అధికారిక ఒప్పందం కుదుర్చుకుంది.దీంతో అక్కడ యూపీఐ సేవలు అధికారికంగా అందుబాటులోకి రానున్నాయి. ఇండోనేషియాయొక్క క్యూఆర్ఐఎస్‌తో యూపీఐని అనుసం ధానించే ప్రక్రియ చివరి దశకు చేరింది.భారత రిజర్వ్ బ్యాంక్ మరియు బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ (బీఐఎస్) కలిసి ప్రాజెక్ట్ నెక్సస్ పై వేగంగా పనిచేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ కింద భారతదేశం, మలేషియా , థాయిలాండ్ , సింగపూర్ , మరియు ఫిలిప్పీన్స్ దేశాల డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలను ఒకే గొడుగు కిందికి తెస్తు న్నారు.ఇది అందుబాటులోకి వస్తే, ఈ ఐదు ఆగ్నేయాసియా దేశాలలో భారతీయులు ఎక్కడికైనా వెళ్లి ఒకే ఒక్క యూపీఐ యాప్ ద్వారా సులభంగా రీటైల్ చెల్లింపులు చేసుకోవచ్చు

## పర్యాటకరంగం అభివఅద్ధి

అంతర్జాతీయంగా యూపీఐ ఆమోదం లభించడం వల్ల ఆయా దేశాల పర్యాటక రంగం గణనీయంగా వఅద్ధి చెందింది. ప్రపంచవ్యాప్తంగా ప్రయాణించే భారతీయ పర్యాటకుల సంఖ్య నిరంతరం పెరుగుతుండటంతో, వారిని ఆకర్షించడానికి విదేశాలు యూపీఐని ఒక శక్తివంతమైన సాధనంగా వాడుకుంటున్నాయి. విదేశాలకు వెళ్లే పర్యాటకులు ఎయిర్‌పోర్టులలో లేదా బ్యాంకుల వద్ద భారీగా కమీషన్లు చెల్లించి స్థానిక కరెన్సీని లేదా ఫారెక్స్ కార్డులను కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు పర్యాటకులు తమ మొబైల్‌లోని గూగుల్ పే లేదా ఫోన్‌పే యాప్ ద్వారా నేరుగా విదేశాల్లోని క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసే వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. రూపాయి లలోనే డబ్బులు కట్ అవుతాయి. దీనివల్ల కరెన్సీ మార్పిడి తలనొప్పులు తగ్గి ప్రయాణాలు మరింతసులువయ్యాయి. చెల్లింపుల ప్రక్రియ సులభతరం కావడం వల్ల పర్యాటకులు విదేశాలలో ఎక్కువగా ఖర్చు చేయడానికి వెనకాడటం లేదు. ఉదాహరణకు, ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ లేదా దుబాయ్ మాల్స్ వంటి ప్రదేశాలలో కరెన్సీ నోట్లను లెక్కపెట్టే పని లేకుండా, కేవలం స్కాన్ చేసి పేమెంట్ చేస్తుండటంతో షాపింగ్, డైనింగ్, మరియు వినోద రంగాల ఆదాయం భారీగా పెరిగింది. పెద్ద మాల్స్‌లో అంతర్జాతీయ క్రెడిట్ కార్డులు చెల్లుతాయి, కానీ రోడ్డు పక్కన ఉండే చిన్న సావనీర్ షాపులు, స్థానిక రెస్టారెంట్లు లేదా టాక్సీలలో కార్డులు తీసుకోరు. నేపాల్, శ్రీలంక, కంబోడియా వంటి దేశాలలో స్థానిక క్యూఆర్ కోడ్‌లతో యూపీఐని లింక్ చేయడం వల్ల, భారతీయ ప ర్యాటకులు చిన్న దుకాణాలలో కూడా సులభంగా డిజిటల్ పేమెంట్లు చేస్తున్నారు. దీనివల్ల అక్కడి స్థానిక ఆర్థిక వ్యవస్థ, పర్యాటక రంగం వేగంగా బలపడుతున్నాయి. యూపీఐ సౌకర్యం అందు బాటులోకి వచ్చిన తర్వాత ఫ్రాన్స్, భూటాన్, నేపాల్, యూఏఈ వంటి దేశాలను సందర్శించేభారతీయ పర్యాటకుల సంఖ్యలో స్పష్టమైన పెరుగుదల కనిపించింది. ఉదాహరణకు, ఫ్రాన్స్‌లో లైరా నెట్‌వర్క్ ద్వారా యూపీఐని ప్రవేశపెట్టిన తర్వాత అక్కడికి వచ్చే భారతీయ పర్యాటకుల సంఖ్య దాదాపు 40% పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి.

## సురక్షిత ప్రయాణం

విదేశీ పర్యటనల్లో ఎక్కువ మొత్తంలో నగదు లేదా ఖరీదైన అంతర్జాతీయ కార్డులను జేబులో పెట్టుకుని తిరగడం పర్యాటకులకు పెద్ద భద్రతా సమస్య. దొంగతనాలు జరుగుతాయనే భయం ఉంటుంది. యూపీఐ వల్ల ప్రయాణికులు కేవలం మొబైల్ ఫోన్‌తో సురక్షితంగా తిరగగలుగుతున్నారు. భద్రత పెరగడం వల్ల కూడా ఆయా దేశాలకు వెళ్లే పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. మొత్తంగా చెప్పాలంటే, ఒక దేశం యూపీఐని అంగీకరిస్తే, అది భారతీయ పర్యాటకులకు అ త్యంత అనుకూలమైన దేశంగా మారిపోతున్నది, తద్వారా ఆ దేశ పర్యాటక ఆదాయం అమాంతం పెరుగుతున్నది.

## భారత్‌కు వచ్చే విదేశీ యాత్రికులకోసం "యూపీఐ వన్ వరల్డ్"

యూపీఐ వన్ వరల్డ్ అనేది భారతదేశానికి వచ్చే విదేశీ పర్యాటకులు, ప్రవాసుల కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేకమైన ప్రీపెయిడ్ పేమెంట్ వాలెట్. దీని ద్వారా విదేశీయులు భారతదేశంలో తమ దేశానికి చెందిన యాప్స్ లేకుండానే, మన దేశంలో లోకల్ భారతీయుల్లాగే క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి సులభంగా పేమెంట్లు చేయవచ్చు. విదేశీ పర్యాటకులు భారతదేశానికి చేరుకున్న తర్వాత ఎయిర్‌పోర్టులలో (ఉదాహరణకు ఐజీఐ విమానాశ్రయం, ఢిల్లీ), ప్రత్యేక ఫారెక్స్ కౌంటర్లలో లేదా అధీకఅత బ్యాంక్ శాఖలలో ఈ యూపీఐ వన్ వరల్డ్ వాలెట్‌ను పొందవచ్చు. వారు తమ పాస్‌పోర్ట్, వీసా మరియు భారతీయ మొబైల్ నంబర్ వివరాలను స మర్పించి దీనిని యాక్టివేట్ చేసుకోవాలి.పర్యాటకులు తమ వద్ద ఉ న్న విదేశీ కరెన్సీని (డాలర్లు, పౌండ్లు, యూరోలు మొదలైనవి) లేదా అంతర్జాతీయ క్రెడిట్/డెబిట్ కార్డులను ఉపయోగించి ఈ వాలెట్‌లో భారతీయ రూపాయలను లోడ్ చేసుకోవచ్చు. దీంట్లో లోడ్ చేసిన డబ్బుకు భారతీయచట్టాల ప్రకారం ఒక పరిమితి ఉంటుంది. ఈ వాలెట్‌ను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) యొక్క అధికారిక భీమ్ యూపీఐ యాప్‌కు లేదా భాగస్వామ్య బ్యాంకుల యాప్‌లకు లింక్ చేస్తారు.ఆ తర్వాత, పర్యాటకులు భారతదేశంలోని ఏ చిన్న కిరాణా కొట్టు నుండి పెద్ద మాల్ వరకు ఉన్న యూపీఐ క్యూఆర్ కోడ్‌లనైనా స్కాన్ చేసి క్షణాల్లో పేమెంట్లు చేయవచ్చు. అవసరమైతే ఈ వాలెట్ బ్యాలెన్స్ నుండి వారు భారతదేశంలోని ఏటిఎం లలో డబ్బును క్యాష్‌గా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. పర్యాటకులు తమ స్వదేశానికి తిరిగి వెళ్లే ముందు, వారి వాలెట్‌లో మిగిలిపోయిన భారతీయ రూపాయలను తిరిగి వారి విదేశీ కరెన్సీలోకి మార్చుకోవ చ్చు లేదా వారి అంతర్జాతీయ కార్డుల్లోకి జమ చేయించుకోవచ్చు.

## విదేశాల్లో యూపీఐ ఉచితం కాదు

విదేశీ పర్యటనల్లో యూపీఐ (యూపీఐ ఇంటర్నేషనల్) ఉపయోగించడం చాలా సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, ఇది పూర్తిగా ఉచితం కాదు. విదేశాలలో మనం లావాదేవీలు చేసినప్పుడు కరె న్సీ మార్పిడి రుసుములు, బ్యాంక్ సర్వీస్ ఛార్జీలు వర్తిస్తాయి. భారతదేశంలో లాగే విదేశాలలో కూడా కస్టమర్లు యూపీఐ ద్వారా పేమెంట్ చేసినప్పుడు ఎటువంటి అదనపు ట్రాన్సాక్షన్ ఫీజు లేదా ఎండీఆర్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఆయా దేశాలలోని స్థానిక వ్యాపారులు అ క్కడి పేమెంట్ గేట్‌వే నిబంధనల ప్రకారం నిర్దిష్ట ప్లాట్‌ఫారమ్ లేదా నెట్‌వర్క్ ఫీజులను భరిస్తా రు. మీరు విదేశీ దుకాణంలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసినప్పుడు, మీ బ్యాంక్ ఖాతా నుండి భారతీయ రూపాయలు (ఐఎన్ ఆర్) కట్ అయి, అక్కడి వ్యాపారికి వారి స్థానిక కరెన్సీలో (ఉదాహరణకు దిర్హామ్స్ లేదా యూరోలు) డబ్బు అందుతుంది. ఈ మార్పిడి ప్రక్రియ కోసం బ్యాంకులు సాధారణంగా 1% నుండి 3.5% వరకు ఫారెక్స్ మార్కప్ ఛార్జీని విధిస్తాయి. ఇది గూగుల్‌లో కనిపించే సాధారణ ఎక్స్ఛేంజ్ రేట్ కంటే కొంచెం ఎక్కువగా ఉంటుంది. అంతర్జాతీయ క్రెడిట్ కా ర్డులపై విధించే ఫారెక్స్ ఛార్జీలతో (3.5% నుండి 4% వరకు) పోలిస్తే యూపీఐ ఫారెక్స్ మార్కప్ చాలా తక్కువ మరియు లాభదాయకం. గూగుల్ పే లేదా ఫోన్‌పే వంటి థర్డ్-పార్టీ యాప్స్ ఎటువంటి ఫీజు తీసుకోవు. కానీ, విదేశీ లావాదేవీలను అంతర్జాతీయ బదిలీగా పరిగణిస్తారు. కాబట్టి కొన్ని బ్యాంకులు ప్రతి లావాదేవీపై ఒక చిన్న స్థిరమైన సేవా రుసుమును వసూలు చేసేఅవకాశం ఉంది.

## మనదేశంలో దెబ్బతిన్న వీసా, మాస్టర్ కార్డుల మార్కెట్

భారతదేశంలో యూపీఐ మరియు రూపేల అసాధారణ వఅద్ధి వల్ల అంతర్జాతీయ దిగ్గజాలైన వీసా, మాస్టర్‌కార్డ్ సంస్థలు తమ మార్కెట్ ఆధిపత్యాన్ని భారీగా కోల్పోయాయి. 2016 కంటే ముందు భారత డిజిటల్ చెల్లింపుల మార్కెట్‌లో దాదాపు 76% పైగా వాటాతో ఏకఛత్రాధిపత్యంవహించిన ఈ సంస్థల మార్కెట్ ఇప్పుడు మునుపెన్నడూ లేనంతగా పడిపోయింది. గతంలో భారతదేశంలో జరిగే ప్రతి డిజిటల్ లావాదేవీపై వీసా, మాస్టర్‌కార్డ్‌లు 1.5% నుండి 3% వరకు కమీషన్ రూపంలో వేల కోట్ల రూపాయలు ఆర్జించేవి. యూపీఐ పూర్తిగా ఉచితం కావడం వల్ల,వీసా మరియు మాస్టర్‌కార్డ్ సంస్థలు భారతదేశంలో ఏటా సుమారు వి1 బిలియన్ నుండి వి1.5 బిలియన్ల (రూ. 8,000 - 12,000 కోట్లు) నెట్‌వర్క్ ఫీజుల ఆదాయాన్ని కోల్పోతున్నాయి. ఒకప్పుడు దేశంలోని డెబిట్ కార్డులలో 90% పైగా వీసా, మాస్టర్‌కార్డ్ నెట్‌వర్క్‌ల ద్వారానే జారీ అయ్యేవి. కేంద్ర ప్రభుత్వం 'జన్ ధన్ యోజన' ద్వారా కోట్లాది మందికి ఉచితంగా రూపే డెబిట్ కార్డులను అందించింది. దీనివల్ల మొత్తం డెబిట్ కార్డుల జారీ మార్కెట్‌లో రూపే దాదాపు60% పైగా వాటాను సొంతం చేసుకుంది. ఫలితంగా, వీసా మరియు మాస్టర్‌కార్డ్ నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే డెబిట్ కార్డ్ లావాదేవీలు ఏకంగా 55% పైగా పడిపోయాయి. 2019 నాటికి భారతదేశ క్రెడిట్ కార్డ్ లావాదేవీలలో వీసా, మాస్టర్‌కార్డ్ వాటా ఏకంగా 95% పైగా ఉండేది. రూపే క్రెడిట్ కార్డులను నేరుగా యూపీఐ కి లింక్ చేసుకునే సదుపాయాన్ని ఆర్‌బీఐ కల్పించింది. ఈ మాస్టర్‌స్ట్రోక్ కారణంగా కొత్తగా జారీ అవుతున్న క్రెడిట్ కార్డులలో రూపే వాటా 50% కి చేరింది. మొత్తం క్రెడిట్ కార్డ్ మార్కెట్ విలువలో రూపే 18% వాటాను సాధించడమే కాకుండా, లావాదేవీల సంఖ్య పరంగా ఏకంగా 38% వాటాను కైవసం చేసుకుని వీసా, మాస్టర్‌కార్డ్‌ల మార్కెట్ ను భారీగా దెబ్బతీసింది. ప్రపంచ వ్యాప్తంగా వీసా నెట్‌వర్క్ రోజుకు సుమారు 250 నుండి 300 మిలియన్ల లావాదేవీలను ప్రాసెస్ చేస్తుంది. కానీ భారతదేశంలో ఒక్క యూపీఐ వ్యవస్థే రోజుకు 640 మిలియన్లకు పైగా లావాదేవీలను నిర్వహిస్తూ వీసా యొక్క గ్లోబల్ వాల్యూమ్‌ను సైతం అధిగమించింది. భారతదేశ రిటైల్ డిజిటల్ చెల్లింపులలో 75% పైగా వాటా ఇప్పుడు యూపీఐదే. ఈ భారీ నష్టాన్ని భరించలేక ఇప్పుడు మాస్టర్‌కార్డ్, వీసా సంస్థలు కూడా భారతదేశంలో మనుగడ సాగించడానికి కేవలం కార్డుల పైనే ఆధారపడకుండా, 'క్రెడిట్-ఆన్-యూపీఐ' వంటి కొత్త సాంకేతికతలలో భాగస్వామ్యం పంచుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నా యి.

## వీసా, మాస్టర్ కార్డ్ సరికొత్త వ్యూహాలు

భారతదేశంలో కోల్పోయిన తమ మార్కెట్ ఆధిపత్యాన్ని తిరిగి సాధించుకోవడానికి మరియు యూపీఐ, రూపేల తీవ్రమైన పోటీని తట్టుకోవ డానికి వీసా మరియు మాస్టర్‌కార్డ్ సంస్థలు తమ వ్యాపార వ్యూహాలను పూర్తిగా మార్చుకున్నాయి. కేవలం సాంప్రదాయ ప్లాస్టిక్ కార్డులకే పరిమితం కాకుండా, అవి సరికొత్త డిజిటల్ వ్యూహాలతో ముందుకెళ్తున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నిబంధనల ప్రకారం వీసా, మాస్టర్‌కార్డ్‌లు కూడా తమ క్రెడిట్ కార్డులను నేరుగా యూపీఐ యాప్‌లకు లింక్ చేసే సాంకేతికతను అభివఅద్ధి చేశాయి. దీనివల్ల కస్టమర్లు వీసా క్రెడిట్ కార్డులను కూడా యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా వాడుకోవచ్చు. బ్యాంకులు యూపీఐ ద్వారా ఇచ్చే ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్స్ నిర్వహణ కోసం ఈ సంస్థలు బ్యాంకులతో జతకడుతున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్లలో కార్డ్ వివరాలు దొంగిలించబడ కుండా ఉండటానికి ఆర్‌బీఐ తెచ్చిన 'కార్డ్ టోకనైజేషన్' సాంకేతికతను ఈ సంస్థలు మరింత పటిష్టం చేశాయి. పెద్ద మొత్తంలో లావాదేవీలు చేసే కార్పొరేట్ సంస్థలు మరియు కస్టమర్లకు యూపీఐ కంటే అత్యంత సురక్షితమైన ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ నెట్‌వర్క్‌ను అందిస్తూ, భద్రత ను తమ ప్రధాన ఆయుధంగా వాడుకుంటున్నాయి. యూపీఐ లావాదేవీలపై కస్టమర్లకు ఎటువంటి క్యాష్‌బ్యాక్‌లు లేదా రివార్డ్ పాయింట్లు పెద్దగా రావు. దీనిని క్యాష్ చేసుకుంటూ వీసా మరి యు మాస్టర్‌కార్డ్ సంస్థలు తమ క్రెడిట్ కార్డులపై భారీగా రివార్డ్ పాయింట్లు, ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్, మరియు డిస్కౌంట్ ఆఫర్లను ఇస్తున్నాయి. ఎక్కువ జీతం లేదా వ్యాపార ఆదాయం ఉండి, లక్షల్లో ఖర్చు చేసే ప్రీమియం కస్టమర్లను ఆకర్షించడానికి ప్రత్యేకమైన కార్డ్ వేరియంట్లను ప్రవేశపెడుతున్నాయి. వ్యాపార సంస్థల మధ్య జరిగే పెద్ద మొత్తాల లావాదేవీలలో యూపీఐ పరిమితులు ఉన్నాయి. అందువల్ల ఈ సంస్థలు కంపెనీల బల్క్ పేమెంట్లు మరియు సప్లై చైన్ ఫై నాన్సింగ్ వైపు మళ్లాయి. విదేశీ ప్రయాణాలు చేసే భారతీయులకు మరియు అంతర్జాతీయ ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో షాపింగ్ చేసేవారికి వీసా, మాస్టర్‌కార్డ్‌ల అంతర్జాతీయ నెట్‌వర్క్ ఇప్పటికీ అత్యుత్తమ ఎంపికగా ఉ ంది. ఆ గ్లోబల్ కనెక్టివిటీని అవి మరింత ప్రమోట్ చేస్తున్నాయి. కేవలం నెట్‌వర్క్ ప్రొవైడర్లుగా కాకుండా, భారతదేశంలోని కొత్త ఫిన్‌టెక్ కంపెనీలు, పేమెంట్ గేట్‌వేలు మరియు నియో-బ్యాంకులకు అవసరమైన టెక్నాలజీ ఆర్కిటెక్చర్, డేటా అనలిటిక్స్ సేవలను వి క్రయించడం ద్వారా ఈ సంస్థలు సరికొత్త ఆదాయ వనరులను సఅష్టించుకుంటు న్నాయి. ఈ వ్యూహాల ద్వారా వీసా మరియు మాస్టర్‌కార్డ్ సంస్థలు భారతదేశంలో కేవలం "కార్డుల కంపెనీ లు"గా కాకుండా "సమగ్ర డిజిటల్ టెక్నాలజీ కంపెనీలు"గా రూపాంతరం చెందుతున్నాయి.

## ముగియనున్న కార్డుల యుగం

భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవం మరియు ఆర్‌బీఐ తీసుకొస్తున్న సరికొత్త నిబంధనల కారణంగా భవిష్యత్తులో క్రెడిట్ కార్డ్ మార్కెట్ ఊహించని రీతిలో మారబోతోంది. సాంప్రదాయ ప్లాస్టిక్ కార్డుల కాలం క్రమంగా ముగిసి, పూర్తి డిజిటల్ మరియు యూపీఐ ఆధారిత క్రెడిట్ వ్యవస్థ రాజ్యమేలబోతోంది. భవిష్యత్తులో ప్రజలు ప్లాస్టిక్ క్రెడిట్ కార్డులను జేబులో పెట్టుకుని తిరగడం దాదాపు మానేస్తారు. రూపేతో పాటు వీసా, మాస్టర్‌కార్డ్‌లు కూడా యూపీఐ నెట్‌వర్క్ తో పూర్తిగా అనుసంధానం కావడం వల్ల, ప్రతి ఒక్కరూ తమ క్రెడిట్ కార్డును మొబైల్ యాప్‌కే లింక్ చేసుకుంటారు. రోడ్డు పక్కన ఉండే చిన్న దుకాణాలలో కూడా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులు జరుపుతారు. కార్డ్ అప్లై చేసిన తర్వాత వారం రోజులు వేచి ఉండే రోజులు పోతాయి. భవిష్యత్తులో బ్యాంకులు కేవలం కొన్ని నిమిషాల్లోనే డిజిటల్ కేవైసీ పూర్తి చేసి, వెంటనే ఫోన్‌లో వాడుకోవడానికి వీలుగా 'వర్చువల్ క్రెడిట్ కార్డ్' ను జారీ చేస్తాయి. దీనివల్ల ప్లాస్టిక్ కార్డుల తయారీ మరియు పంపిణీ ఖర్చులు తగ్గిపోతాయి.పెద్ద మొత్తంలో క్రెడిట్ కార్డులు పొందే అర్హత లేని యువత మరియు చిన్న ఉద్యోగుల కోసం 'డిజిటల్ క్రెడిట్ లైన్స్'అందుబాటులోకి వస్తాయి. బ్యాంకులు ముందే కొంత మొత్తాన్ని (ఉదాహరణకు రూ.10,000 లేదా రూ.20,000) వినియోగదారుడి యూపీఐ ఖాతాకు క్రెడిట్ లిమిట్‌గా కేటాయిస్తాయి. దీనిని కస్టమర్లు అత్యవసర సమయాల్లో వాడుకుని, తర్వాత జీతం రాగానే తిరిగి చెల్లించవచ్చు. ఇది క్రెడిట్ కార్డ్ మార్కెట్‌ను మరింత విస్తరిస్తుంది.ప్రస్తుతం అన్ని కార్డులపై ఒకే రకమైన ఆఫర్లు ఉం టున్నాయి. కానీ భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో, కస్టమర్ల ఖర్చుల అలవాట్లను బట్టి రివార్డులు మారతాయి. ఉదాహరణకు, మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారైతే మీకు విమాన టిక్కెట్లపై, ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కువగా చేసేవారైతే అమెజాన్/ఫ్లిప్‌కార్ట్‌లపై ప్రత్యేకం గా డిస్కౌంట్లు ఇచ్చేలా కార్డులు స్వయంచాలకంగా డిజైన్ చేయబడతాయి. ఆన్‌లైన్ మోసాలను అరికట్టడానికి క్రెడిట్ కార్డ్ భద్రత సరికొత్త స్థాయికి చేరుకుంటుంది. కార్డులపై ఉండే పిన్ నంబర్లకు బదులుగా, కార్డుపైనే ఫింగర్‌ప్రింట్ స్కానర్ ఉండే 'బయోమెట్రిక్ క్రెడిట్ కార్డులు' రాబోతున్నాయి. మీ వేలిముద్ర పడితేనే ఆ కార్డ్ పనిచేస్తుంది. అలాగే ఆన్‌లైన్ లావాదేవీలన్నీ పూర్తిగా టోకనైజేషన్ పద్ధతిలోనే జరుగుతాయి. మొత్తంగా చెప్పాలంటే, భవిష్యత్తులో క్రెడిట్ కార్డ్ అనేది ఒక ప్లాస్టిక్ ముక్కగా కాకుండా, మొబైల్ ఫోన్‌లోనే ఇమిడిపోయే ఒక సౌకర్యవంతమైన "డిజిటల్ అప్పు" సౌకర్యంగా మారిపోనుంది.




నిష్పక్షపాత వార్తల నిజనేస్తం

# నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

22ND ANNIVERSARY



మంగళవారం 21-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 105 రూ॥ 6.00




## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

### దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది

- 'విక్రమ్-1' విజయవంతం.. యువత నైపుణ్యానికి నిదర్శనం
- పార్లమెంట్ సమావేశాలకు ముందు మీడియాతో మాట్లాడిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. ఈ సమావేశాలు

04 లో

## అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ

### సీజేపీని చర్చలకు పిలిచిన జేపీ నడ్డా



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
సీజేపీ కార్యకర్తల 'చలో పార్లమెంట్' పిలుపుతో ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు కేంద్ర హోంమంత్రి

04 లో

## ఆక్వా రంగాన్ని కష్టాల నుంచి గట్టెక్కించండి

### ముగ్గురు కేంద్రమంత్రులకు వేర్వేరుగా చంద్రబాబు లేఖలు



అమరావతి, నేటిధాత్రి:
ఏపీలో ఆక్వా రంగం, రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు ముగ్గురు కేంద్రమంత్రులకు ఆయన

04 లో

# రంగారెడ్డి జిల్లాలో డబుల్ రిజిస్ట్రేషన్ల దందా?




### ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు:

ఒకే ఆస్తికి రెండు రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి?
పత్రాల పరిశీలనలో ఎక్కడ లోపం జరిగింది?
బాధ్యులపై శాఖాపరమైన లేదా క్రిమినల్ చర్యలు ఉంటాయా?

### బాధితులకు త్వరితగతిన న్యాయం ఎలా జరుగుతుంది?

భూ లావాదేవీల్లో పారదర్శకత కోసం ప్రతి రిజిస్ట్రేషన్‌కు ముందు డిజిటల్ రికార్డుల సమగ్ర పరిశీలన, ఎన్‌కంబరెన్స్ వెరిఫికేషన్, అనుమానాస్పద లావాదేవీలపై "ప్రత్యేక ఆడిట్" నిర్వహించాలని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

## భూ మాఫియా మధ్యవర్తులు..అవినీతి రిజిస్ట్రార్ కుమ్మక్కుపై తీవ్ర అనుమానాలు?

- ఒకే ఆస్తికి రెండు రిజిస్ట్రేషన్లు ఎలా? ●బాధితుల ఆవేదన, విచారణ కోరుతున్న ప్రజలు ●నిద్రమత్తులో ఆడిట్ విభాగం?

"నేటిధాత్రి" హైదరాబాద్.
రంగారెడ్డి జిల్లాలో భూముల విలువలు ఆకాశాన్నంటుతున్న వేళ, డబుల్ రిజిస్ట్రేషన్లు, నకిలీ పత్రాలు, రికార్డుల మార్పులు వంటి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. ఒకే సర్వే నంబరు లేదా ఒకే ఆస్తిపై వేర్వేరు వ్యక్తుల పేర్లతో రిజిస్ట్రేషన్లు జరిగినట్లు బాధితులు ఆరోపిస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిల్లాలోని ఒక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పనితీరుపై విమర్శలు వ్యక్తమయ్యాయి.?బాధితుల వాదన ప్రకారం, రికార్డుల పరిశీలనలో నిర్లక్ష్యం, మధ్యవర్తుల జోక్యం, పత్రాల ధృవీకరణలో లోపాలు వంటి కారణాలతో డబుల్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఏర్పడుతోందని చెబుతున్నారు. దీంతో నిజమైన యజమానులు కోర్టులు, రెవెన్యూ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తెలంగాణలోని కొన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అవినీతి ఆరోపణలు, ఏసీబీ చర్యలు, అధికారులపై క్రమశిక్షణ చర్యలు చోటుచేసుకోవడం వల్ల రిజిస్ట్రేషన్ వ్యవస్థపై మరింత చర్చ మొదలైంది. అయితే ప్రతి డబుల్ రిజిస్ట్రేషన్ కేసులో అధికారుల ప్రమేయం ఉందని చెప్పడానికి అధికారిక విచారణ అవసరం.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం ఆగస్టు 10 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రులు

హైదరాబాద్, నేటిధాత్రి:
క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇందుకోసం రూ.10 వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించాలని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికను డ్రా పద్ధతిలో చేపడతామని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారికి టోకెన్‌గా చెల్లించిన రూ.10 వేల మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లిస్తామని వెల్లడించారు. కేటాయించిన ప్లాట్లను పదేళ్ల

04 లో

## గులాబీ జెండా ఎగరడం ఖాయం




- పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపు
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులకు గులాబీ కండువా
- కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బాన్సువాడ నియోజకవర్గంలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని, మాజీ మంత్రి,

04 లో

- 70-90 శాతం తగ్గింపు పేరుతో ఆకర్షణీయ ప్రకటనలు.. అసలు ధరలపై అనుమానాలు










- కిలోకు రూ.500కే బ్రాండెడ్ దుస్తులంటూ ప్రచారం.. నాణ్యత, పరిశుభ్రత, బిల్లులపై ప్రశ్నలు

# భారీ డిస్కౌంట్ల మాయాజాలం...

- బిల్లులు లేకుండా అమ్మకాలా..? తనిఖీలు పెంచాలని వినియోగదారుల సంఘాల డిమాండ్




నేటిధాత్రి, ప్రత్యేక ప్రతినిధి:
రాష్ట్రవ్యాప్తంగా "70 శాతం డిస్కౌంట్", "90 శాతం వరకు తగ్గింపు", "కిలోకు రూ.500కే బ్రాండెడ్ దుస్తులు" వంటి ఆకర్షణీయ బోర్డులతో దుస్తుల విక్రయ కేంద్రాలు వినియోగదారులను పెద్దఎత్తున ఆకర్షిస్తున్నాయి. భారీ తగ్గింపుల పేరుతో జరుగుతున్న ఈ అమ్మకాల వెనుక నిజంగా వినియోగదారులకు లాభం ఉందా? లేక ఇది కేవలం వ్యాపార వ్యూహమా? అన్న సందేహాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా పండుగలు, ప్రత్యేక సీజన్లు, నగరాల్లో నిర్వహించే తాత్కాలిక విక్రయ కేంద్రాల వద్ద వేలాదిమంది కొనుగోలుదారులు బారులు తీరుతుండటంతో ఈ వ్యాపారం వేగంగా విస్తరిస్తోంది.

## కిలోల బట్టల వ్యాపారంలో అక్రమాలా..? వినియోగదారుల జేబుకు గండా..?

### ఎంఆర్‌పీ పెంచి.. భారీ తగ్గింపుల ప్రచారమా..?

కొన్ని విక్రయ కేంద్రాల్లో ముందుగా వస్త్రాలపై ఉన్న గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ)ని కృత్రిమంగా పెంచి, ఆ తర్వాత 50 నుంచి 80 శాతం వరకు తగ్గించినట్లు చూపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వినియోగదారులకు భారీ తగ్గింపు లభించినట్లు భావన కలుగుతున్నప్పటికీ, మార్కెట్‌లో అదే వస్తువు సాధారణ ధరతో పోలిస్తే పెద్దగా తేడా ఉండకపోవచ్చని వినియోగదారుల హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. ఇటువంటి ప్రచారాలపై సంబంధిత శాఖలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### కిలోల లెక్కన దుస్తులు.. అసలు మూలం ఏది..?

ఇటీవలి కాలంలో "కిలోకు బట్టలు" పేరుతో కొత్త తరహా వ్యాపారం వేగంగా విస్తరిస్తోంది. విదేశాల నుంచి దిగుమతి చేసిన సెకండ్‌హ్యాండ్ దుస్తులు, ఎగుమతుల్లో మిగిలిపోయిన నిల్వలు లేదా స్వల్ప లోపాలు ఉన్న వస్త్రాలను కిలోల లెక్కన విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. అయితే ఆ దుస్తుల అసలు మూలం, నాణ్యత, పరిశుభ్రత, భద్రత ప్రమాణాలపై వినియోగదారులకు పూర్తి సమాచారం అందుతున్నదా అనే అంశంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### బిల్లులు లేవు.. రిటర్న్ సౌకర్యం లేదు..?

కొన్ని దుకాణాల్లో కొనుగోలు చేసిన తర్వాత సరైన బిల్లులు ఇవ్వడం లేదని, రిటర్న్ లేదా ఎక్స్ఛేంజ్ సౌకర్యం కల్పించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. భారీ డిస్కౌంట్ పేరుతో ఆకర్షించిన తర్వాత నిబంధనలను స్పష్టంగా వెల్లడించకపోవడం వల్ల కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. అయితే అన్ని వ్యాపారులు ఇలాంటి పద్ధతులు అనుసరిస్తున్నారని చెప్పడానికి ఆధారాలు లేవని, చట్టబద్ధంగా పారదర్శకంగా వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థలు కూడా ఉన్నాయని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

### వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

భారీ తగ్గింపు అనే ప్రచారాన్ని మాత్రమే నమ్మకుండా, ఇతర దుకాణాల్లో ధరలతో పోల్చి చూసిన తర్వాతే కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా బిల్లు తీసుకోవడం, వస్త్రాలపై ఉన్న లేబుళ్లు, తయారీ వివరాలు, నాణ్యత ప్రమాణాలు, రిటర్న్ నిబంధనలను పరిశీలించడం అవసరమని సూచిస్తున్నారు. తక్కువ ధర కంటే వస్తువు నాణ్యత, ఉపయోగకరతకే ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతున్నారు.

### ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు

డిస్కౌంట్‌కు ముందు చూపిస్తున్న ఎంఆర్‌పీ నిజమైనదేనా..?
కిలోల లెక్కన విక్రయించే దుస్తుల అసలు మూలం ఏమిటి..?
వాటి నాణ్యత, పరిశుభ్రతకు బాధ్యత ఎవరిది..?
వినియోగదారులకు సరైన బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదు..?
సంబంధిత శాఖల తనిఖీలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా..?

### తనిఖీలు పెంచాలన్న డిమాండ్


తప్పుదారి పట్టించే ప్రకటనలు, నిబంధనల ఉల్లంఘనలు, బిల్లులు ఇవ్వకపోవడం వంటి అంశాలపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని వినియోగదారుల సంఘాలు కోరుతున్నాయి. వినియోగదారుల హక్కులను పరిరక్షించేలా అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాయి.

### ముగింపు

డిస్కౌంట్ సేల్స్, కిలోల బట్టల విక్రయాలు వినియోగదారులకు తక్కువ ధరలో కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించవచ్చు. అయితే ధరల్లో పారదర్శకత, నాణ్యతపై స్పష్టత, తప్పనిసరి బిల్లులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలు సమానంగా అమలైతేనే ఈ వ్యాపారంపై ప్రజల విశ్వాసం పెరుగుతుంది. భారీ తగ్గింపుల ప్రచారాన్ని మాత్రమే నమ్మకుండా, ప్రతి కొనుగోలు ముందు పూర్తి వివరాలు తెలుసుకోవడం వినియోగదారుల బాధ్యతగా నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

### ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు



హైదరాబాద్, నేటిధాత్రి:
ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.

04 లో

## ఉద్రిక్తంగా 'చలో పార్లమెంట్' పిలుపు

- సీజేపీ కార్యకర్తల రాకతో పార్లమెంట్ పరిసరాల్లో ఉద్రిక్తత
- పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలాది మంది
- ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం

04 లో

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో





నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026


మంగళవారం 21-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 105 రూ॥ 6.00



22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తల నిజరూపం

నేటిధాత్రి ®

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

## దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయని ప్రధాని పేర్కొన్నారు. భారత అంతరిక్ష రంగంలో నవశకం ప్రారంభమైందని, భారత స్టార్టప్ సంస్థ స్కైరూట్ అభివృద్ధి చేసిన 'విక్రమ్-1' రాకెట్ విజయవంతంగా ప్రయోగించబడడం దేశానికి గర్వకారణమని అన్నారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో ఇది ఒక కీలక ఘట్టమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత యువత అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయాన్ని లిఖించిందని కొనియాడారు. విక్రమ్-1 విజయం వెనుక యువత ప్రతిభ, నైపుణ్యం కీలక పాత్ర పోషించాయని చెప్పారు. స్కైరూట్ విజయంతో భారతదేశం ప్రపంచానికి మరోసారి తన సామర్థ్యాన్ని చాటిచెప్పిందన్నారు.

స్టార్టప్ సంస్థ స్కైరూట్ సాధించిన ఈ విజయం వెనుక ఉన్న బృందం నగటు వయస్సు కేవలం 28 సంవత్సరాలేనని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచంలోని కొద్ది దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు అంతరిక్ష సంస్థలు ఉన్నాయని తెలిపారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదని, దేశ యువత సామర్థ్యానికి ఇది నిదర్శనమని అన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ప్రధాని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. "ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదు" అని వ్యాఖ్యానించారు. గత ఏడాదిలో దేశం పలు రంగాల్లో విశేష విజయాలు సాధించిందని ప్రధాని తెలిపారు. గత వర్షాకాల సమావేశాలకు ముందు భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు భారత స్టార్టప్ సంస్థ స్కైరూట్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసిందని అన్నారు.

రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని, సెమీకండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలు వంటి కీలక ప్రాజెక్టులను ప్రారంభించామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల ప్రభావంతో అనేక దేశాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, భారత్ 7.7 శాతం వృద్ధి రేటును నమోదు చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా దేశ ప్రయోజనాల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. "వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు రెండూ చురుగ్గా సాగితేనే దేశానికి మంచి ఫలితాలు వస్తాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నాను" అని మోదీ అన్నారు.

పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులకు తావులేకుండా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరగాలని ప్రధాని ఆకాంక్షించారు.

# ఆక్వా రంగాన్ని కష్టాల నుంచి గట్టెక్కించండి

## ముగ్గురు కేంద్రమంత్రులకు వేర్వేరుగా చంద్రబాబు లేఖలు




అమరావతి, నేటిధాత్రి:

ఏపీలో ఆక్వా రంగం, రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు ముగ్గురు కేంద్రమంత్రులకు ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు.

జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్‌ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీదారులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌ను సీఎం కోరారు. అలాగే ఆక్వా రంగాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఏపీ నుంచి ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు అందించాలని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు విజ్ఞప్తి చేశారు.


ఆక్వా రంగంలో ప్రస్తుతం అమలవుతున్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు నిరంతర సహకారం అందించేందుకు జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్‌ఎఫ్‌డీబీ) ప్రాంతీయ కార్యాలయాన్ని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని మరో లేఖలో కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌ను కోరారు.

ఈ ఏడాది జూన్ 5న విశాఖపట్నంలో జరిగిన సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్ వర్క్‌షాప్‌లో అమరావతిలో ఎన్‌ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. రాజధాని పరిధిలోని నెక్కల్లులో 7.89 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇందుకోసం కేటాయించినట్లు తెలిపారు. తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకుని నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

2028 నాటికి ప్రాంతీయ కార్యాలయం, అక్వేరియం, శిక్షణ కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ ప్రాంతీయ కేంద్రం బ్లూ ఎకానమీ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. పొగాకు ఎగుమతులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏరియేటర్లు, ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీ తగ్గించాలని కూడా కోరారు. బ్లూ ఎకానమీ అభివృద్ధికి కేంద్రం సహకరించాలని, నిర్యాత్ ప్రోత్సాహన్ పథకాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డుపై రూ.5 లక్షల టాప్-అప్ సౌకర్యాన్ని కల్పించాలని కేంద్రమంత్రులకు రాసిన లేఖల్లో సీఎం చంద్రబాబు కోరారు.

# అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ

## సీజేపీని చర్చలకు పిలిచిన జేపీ నడ్డా



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

సీజేపీ కార్యకర్తల 'చలో పార్లమెంట్' పిలుపుతో ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్లమెంట్ భవనంలో వీరి సమావేశం జరిగినట్లు జాతీయ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి.

'చలో పార్లమెంట్' కార్యక్రమం సందర్భంగా నిరసనలకు నాయకత్వం వహిస్తున్న నాయకులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా భేటీ అయినట్లు సమాచారం. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా వారితో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను జేపీ నడ్డా పరామర్శించనున్నట్లు సమాచారం.

పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ముందుకొచ్చిందని కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ప్రకటించింది. తమ డిమాండ్లను వివరించేందుకు ఇద్దరు అధికార ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ కానున్నట్లు సీజేపీ వెల్లడించింది. అయితే ఈ చర్చలపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.

ఇదిలా ఉండగా, పరీక్షల అవకతవకలపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది సీజేపీ కార్యకర్తలు, నిరసనకారులు ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు యత్నించగా భద్రతా బలగాలు అడ్డుకున్నాయి.

ఈ సందర్భంగా నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. అనంతరం పోలీసు బలగాలు, సీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకోగా పలువురు పోలీసులు, సీజేపీ కార్యకర్తలు గాయపడినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో పార్లమెంట్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ పరిణామాల మధ్య సీజేపీ ప్రతినిధులు జేపీ నడ్డాతో భేటీ కానుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ చర్చల అనంతరం పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఉద్రిక్తంగా 'చలో పార్లమెంట్' పిలుపు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

సీజేపీ మద్దతుదారులు బారికేడ్లను తోసుకుంటూ పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు.

సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా సీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్ మార్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే.

ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో పోలీసులు టియర్ గ్యాస్ వినియోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారులను కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీస్ స్టేషన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి నిరసనకారులను ముందుకు కదలకుండా నిలువరించారు.

అయినప్పటికీ బారికేడ్లను తోసుకుంటూ ముందుకు రావడంతో భద్రతా బలగాలు లాఠీచార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడగా, వారికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించారు.

వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఐటీవో--సెంట్రల్ ఢిల్లీ రూట్ కీలక మార్గం కావడంతో అక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై కూడా లాఠీచార్జ్ జరిగినట్లు సమాచారం. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ తోపులాటలో పలువురు పోలీసులు, సీజేపీ కార్యకర్తలు గాయపడ్డారు.

సుమారు 15 మంది ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే భద్రతా బలగాలు నిరసనకారులను అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

మరోవైపు పార్లమెంట్‌కు వెళ్లే అన్ని ప్రధాన మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను తాత్కాలికంగా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు.

పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకుని పార్లమెంట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు కూడా గాయాలైనట్లు సమాచారం.

# గులాబీ జెండా ఎగరడం ఖాయం: కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బాన్సువాడ నియోజకవర్గంలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బాన్సువాడలో మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మోరీల్ శ్రీనివాస్‌రావుతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశామని, మళ్లీ అదే చరిత్ర పునరావృతం అవుతుందని అన్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడాన్ని ప్రస్తావిస్తూ ఆయనపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసిన తర్వాత పార్టీ మారడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

### 'కాంగ్రెస్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు'

పోచారం ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గతంలో స్పీకర్‌గా పనిచేసిన నాయకుడు ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నానో కూడా స్పష్టంగా చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ వయసులో ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు.

### 'రేవంత్ పాలనలో రైతులు ఇబ్బందులు'

కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.



రుణమాఫీ, రైతు సంక్షేమంపై ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. ఎరువులు, విత్తనాలు, యూరియా సరఫరాలో సమస్యలు ఏర్పడ్డాయని, విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా లేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం యాప్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని, ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు కూడా అందుబాటులో లేవని ఆరోపించారు.

### 'ఓట్లతో తగిన గుణపాఠం చెప్పాలి'

కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రుణమాఫీ వంటి హామీలను అమలు చేయని ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బాన్సువాడలో మరోసారి బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని, పార్టీ శ్రేణులు ఎవరూ నిరుత్సాహపడవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్, నేటిధాత్రి:

క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇందుకోసం రూ.10 వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించాలని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికను డ్రా పద్ధతిలో చేపడతామని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారికి టోకెన్‌గా చెల్లించిన రూ.10 వేల మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లిస్తామని వెల్లడించారు. కేటాయించిన ప్లాట్లను పదేళ్ల వరకు విక్రయించకూడదని, అద్దెకు ఇవ్వకూడదనే నిబంధన విధిస్తున్నామని తెలిపారు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలి విడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పారు. లబ్ధిదారుల పేరుపై స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేస్తామని, స్థలంతో పాటు రూ.5 లక్షల సబ్సిడీ కూడా అందజేస్తామని వెల్లడించారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తు విధానం, బ్రోచర్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, లబ్ధిదారులకు స్థలం కేటాయించడంతో పాటు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. పదేళ్ల వరకు ఇళ్లను విక్రయించే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. తొలి దశలో 16 నియోజకవర్గాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని, త్వరలో మిగిలిన నియోజకవర్గాలకు కూడా విస్తరిస్తామని చెప్పారు.

రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని, ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేశామని, ఇకపై ఇంటి స్థలం లేని పేదలకు కూడా స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.

ప్రభుత్వం లాభాపేక్ష లేకుండా పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. క్యూర్ పరిధిలో ఈ పథకాన్ని ప్రారంభించామని, ఇందుకోసం 16 నియోజకవర్గాల్లో స్థలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్లాట్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కొన్ని హౌసింగ్ ప్రాజెక్టులు నగరానికి సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పేదలకు ఉపయోగపడలేదని విమర్శించారు. ప్రస్తుతం నగరంలోని విలువైన ప్రాంతాల్లోనే టవర్లు నిర్మించి పేదలకు అందజేస్తామని చెప్పారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని, ఈ పథకం విఫలమవుతుందని ఆశించారని అన్నారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఈ తరహా గృహనిర్మాణ కార్యక్రమాలు అమలు కావడం లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "గుడిసెలు లేని తెలంగాణ" నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అదే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నాలుగు దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డు కాలనీలు నిర్మించిందని గుర్తు చేశారు. ఎంత విలువైన భూమి అయినా పేదలకే కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తూ రిజర్వేషన్లను అమలు చేస్తామని తెలిపారు. తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో స్థలం లేని పేదలు ఇప్పటికీ అద్దె ఇళ్లలో జీవిస్తున్నారని అన్నారు. క్యూర్ పరిధిలో పేదలకు ప్రభుత్వం స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. గత ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని, తమ ప్రభుత్వం దానిని పునరుద్ధరించిందన్నారు. బల్కంపేట ఎల్లమ్మ బోనాల సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. వచ్చే బోనాల నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



# ప్రభుత్వ ఆస్పత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

హైదరాబాద్, నేటిధాత్రి:

ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి ప్రస్తుతం నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలింతలను సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ఘటన జరిగి పది రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్ల రక్తకణాలు తగ్గడంతో పాటు కిడ్నీలు, ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి పసికందులకు కూడా ఇన్‌ఫెక్షన్ సోకిందని, తల్లి పాలు తాగిన శిశువులు ప్రస్తుతం నీలోఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బాలింతలు పూర్తిగా కోలుకోకపోతే పసికందులను ఎవరు చూసుకుంటారని ప్రశ్నించారు. ఆరుగురికి ఈ నెల 10న ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11న సిజేరియన్ నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ థియేటర్ నిర్వహణ సరిగా లేకపోవడం వల్లే ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు చెబుతున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం, కాలం చెల్లిన మందుల వినియోగం కూడా కారణమని బాధితులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు.

ఘటన జరిగి పది రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వైద్యారోగ్య శాఖ అధికారులు కనీసం బాధితులను పరామర్శించలేదని విమర్శించారు. ఘటనపై సమగ్ర విచారణకు ఇప్పటికీ ఆదేశాలు ఇవ్వలేదని అన్నారు. బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. ఒక బాధితురాలి కుటుంబ సభ్యులు నగలు అమ్మి, అప్పులు చేసి చికిత్స చేయిస్తున్నామని చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్‌లు, బాలింతలకు కేసీఆర్ కిట్‌లు అందించామని గుర్తు చేశారు. మహిళల ఆరోగ్యం కోసం 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని ప్రారంభించామని, 'అమ్మ ఒడి' వాహనాల ద్వారా బాలింతలను సురక్షితంగా ఇళ్లకు చేర్చామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా తగ్గిందని హరీశ్‌రావు ఆరోపించారు.

# అభిజిత్ దీప్కే అరెస్ట్ వార్తలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి: :

కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) అధ్యక్షుడు అభిజిత్ దీప్కేను అరెస్ట్ చేశారంటూ వస్తున్న వార్తలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్, అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అభిజిత్ దీప్కే ప్రస్తుతం జంతర్ మంతర్ ధర్నా ప్రదేశంలో ఉన్నారని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. అభిజిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం గానీ, అరెస్ట్ చేయడం గానీ జరగలేదని కాక్రోజ్ జనతా పార్టీ ప్రకటించింది.

నీట్ పేపర్ లీక్, విద్యా వ్యవస్థలోని లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేయాలని కాక్రోజ్ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం 'చలో పార్లమెంట్'కు ఆ పార్టీ పిలుపునిచ్చింది. అయితే ఈ యాత్రకు ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అయినప్పటికీ భారీ సంఖ్యలో యువత ఈ యాత్రలో పాల్గొన్నారు.

ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ నిరసనకారులు పెద్ద సంఖ్యలో పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. దీంతో కొందరు నిరసనకారులు పోలీసులపై రాళ్లు రువ్వినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు పోలీసులకు గాయాలయ్యాయని తెలుస్తోంది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

మరోవైపు, ఈ యాత్రలో పాల్గొన్న సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జుట్టు పట్టుకుని ఢిల్లీ పోలీసులు లాగారని, ఆమెపై పోలీసులు దాడి చేశారని సీజేపీ ఆరోపించింది. అలాగే ఈ ర్యాలీలో పాల్గొన్న 12 ఏళ్ల బాలికపై కూడా పోలీసులు దాడి చేశారని, ఆమె తలకు గాయమైందని పేర్కొంది. మరో 40 నుంచి 50 మంది సీజేపీ కార్యకర్తలకు కూడా గాయాలయ్యాయని పార్టీ వెల్లడించింది.

సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడంతో పార్లమెంట్, జంతర్ మంతర్‌తో పాటు ఢిల్లీలోని పలు కీలక ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. జూన్ 28 నుంచి నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శనివారం బలవంతంగా సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. కాక్రోజ్ జనతా పార్టీ చేపట్టిన 'చలో పార్లమెంట్' యాత్రకు ఆయన మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

అమరావతి, నేటిధాత్రి:

ఆంధ్రప్రదేశ్‌లో మంగళవారం పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశముందని తెలిపింది.

కోస్తాంధ్రలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. మేఘావృత వాతావరణంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం ప్రాంతం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా అక్కడక్కడా తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు.

అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో అత్యధికంగా 66.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# చెట్లే ప్రకటనల వేదికగా మారుతున్నాయా?

●పరకాల,భూపాలపల్లి హైవేపై కనిపిస్తున్న దృశ్యాలు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి వెంట ఉన్న చెట్లకు వివిధ వ్యవసాయ,వ్యాపార ప్రకటన బోర్డులు పలు చెట్ల కాండాలకు అమర్చిన దృశ్యాలు కనిపిస్తున్నాయి.వ్యవసాయ ఉత్పత్తులు,విత్తనాలు,ఎరువులు,ఇతర వాణిజ్య ప్రకటనలకు సంబంధించిన బోర్డులను చెట్లకు అమర్చడం పర్యావరణ ప్రేమికులనుఆందోళనకు గురిచేస్తోంది.చెట్లను ప్రకటనల కోసం వినియోగించడం కంటే ప్రత్యేక హోర్డింగ్‌లు లేదా స్టాండ్లు ఏర్పాటు చేయడం మంచిదని వారు అభిప్రాయపడుతున్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో చెట్లకు మేకులు కొట్టి లేదా ఇతర పద్ధతుల్లో ప్రకటనలు ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని స్థానికులు పేర్కొంటున్నారు.రహదారి వెంట ఉన్న చెట్ల సంరక్షణపై సంబంధిత శాఖలు దృష్టి సారించి,అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.హరిత వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,చెట్లను కాపాడుతూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించే మార్గాలను అనుసరించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు.

# 24 గంటల నిరాహార దీక్షకు బయలుదేరిన మున్సిపల్ కార్మికులు

**పరకాల, నేటిధాత్రి:**



సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం ఎదుట చేపట్టనున్న 24 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా పరకాల మున్సిపాలిటీ కార్మికులు బయలుదేరారు.

ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తాము గ్రామపంచాయతీ దశ నుంచి మున్సిపాలిటీ వరకు సుమారు 30 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందించామని,కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా విధులు నిర్వర్తించామని తెలిపారు.అయితే 60 సంవత్సరాల వయస్సు కారణంగా ఉద్యోగాల నుంచి తొలగించారని,తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ సమస్యల పరిష్కారానికి సానుకూల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయం జరగని పక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోయిల సుమన్,ఒంటేరు లింగయ్య,బొచ్చు సారయ్య,కొమ్ముల మహేష్,బొచ్చు విజయ్,ఒంటేరు రాజేష్,బొచ్చు నరసయ్య,ఒంటేరు అశోక్,ఒంటేరు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేగువేరా జర్నలిస్ట్ యూనియన్ ఫోరమ్ ఎన్నిక..

●జహీరాబాద్ డివిజన్, అధ్యక్షులు , మక్తబాయి చందుకుమార్



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ : చేగువేరా జర్నలిస్ట్ యూనియన్ (సిజేయు )జహీరాబాద్ డివిజన్ నూతన కమిటీ శనివారం ప్రైవేట్ హోటల్లో ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడులు మక్తబాయి చందు కుమార్,ఉపాధ్యక్షుడుగా చెల్మేడ అనిల్ కుమార్, , ,ప్రధాన కార్యదర్శిగా యాదయ్య కార్యదర్శి సంగారెడ్డి ట్రెజరర్, ఎన్, మహేందర్, యునియన్ , సభ్యులు ప్రవీణ్, రవి, మహేష్, శ్రీనివాస్, నర్సములు, శ్రీనివాస్ ,రాము, మహేష్,బాబు,యాదయ్య, క్షేత్రస్థాయిలో పనిచేసే రిపోర్టర్ల సమస్యల పరిష్కారానికి వారి హక్కుల రక్షణకు ఈ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా యూనియన్ తరపున పోరాడుతామని తెలిపారు.జర్నలిస్టులందరినీ ఒకే తాటికి తెచ్చి వారి వృత్తిపరమైన ఎదుగుదలకు గౌరవానికి భంగం కలగకుండా బాధ్యత యుతంగా పనిచేస్తామని నూతన కమిటీ ప్రతిజ్ఞ చేసింది.ఈ సమావేశంలో స్థానిక ప్రింట్ ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియాకు చెందిన పలువురు సీనియర్ జూనియర్ జర్నలిస్టులు రిపోర్టర్లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

▶▶తుమ్మన్ పల్లి గ్రామ యువ నాయకుడు నూతన సర్పంచ్ నజియా అంజూమ్ షైక్ సోహైల్....



**జహీరాబాద్, నేటిధాత్రి:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఝరాసంగం మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఝరాసంగం మండలం తుమ్మన్ పల్లి గ్రామ యువ నాయకుడు నూతన సర్పంచ్ నజియా అంజూమ్ షైక్ సోహైల్ అన్నారు. ఆయన స్థానిక (విశాల తెలంగాణ) విలేకరితో మాట్లాడుతూ వర్షాల రాకతో వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని, ఈ క్రమంలో మలేరియా, టైఫాయిడ్,డెంగు వంటి విష జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ప్రజలంతా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తేనే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. దోమకాటు నుండి రక్షణ పొందడానికి నిద్రించే సమయంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దోమతెరలను వినియోగించా లన్నారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే చిన్నపాటి అనారోగ్యానికి సైతం అశ్రద్ధ చేయకూడదని, ముఖ్యంగా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే స్వయం వైద్యం చేసుకోకుండా ఏ చిన్న లక్షణం కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన సలహాలు, మందులు వాడాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గీత కార్మికుల ఈత చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోవాలి



▶▶చెట్లు నరికిన వారిపై కేసులు నమోదు చేయాలి....

▶▶గీత కార్మికులకు నష్టపరిహారం అందించాలి: మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్....


**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామంలో గీత కార్మికులకు జీవనాధారమైన ఈత చెట్లను నరికివేసిన వారిపై ప్రభుత్వం వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుదరావుపేట గ్రామ శివారు ధర్మరావుపేట రోడ్డులో నరికివేసిన సుమారు 30 ఈత చెట్లను గ్రామ గౌడ సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, రోడ్లు, చెరువు కట్టల విస్తరణ పేరుతో కొందరు, రియల్ ఎస్టేట్ అభివృద్ధి పేరుతో మరికొందరు తాటి, ఈత చెట్లను విచక్షణారహితంగా నరికివేయడం, దహనం చేయడం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల తరతరాలుగా గీత వృత్తిపై ఆధారపడిన గీత కార్మికుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు.జిల్లాలోని దాసరిపల్లి, ముగ్దంపురం, పోనకల్లు, మల్లంపల్లి, లింగగిరి తదితర గ్రామాల్లో కూడా భూస్వాములు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తాటి, ఈత చెట్లను నరికివేస్తున్నారని ఆరోపించారు. అధికారులు నామమాత్రపు కేసులతో సరిపెట్టడం వల్ల ఈ అక్రమాలు ఆగడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా అబ్కారీ శాఖ, పోలీసు అధికారులు చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు గీత కార్మికులకు తగిన నష్టపరిహారం అందించాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్ గౌడ్, బుదరావుపేట గౌడ సంఘం అధ్యక్షుడు నారగాని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు చిర్ర క్రాంతి కుమార్ గౌడ్, కారోబార్ మమ్మూరి మహేష్ గౌడ్, కార్యదర్శి వల్లపుదాసు తిరుపతి గౌడ్, డైరెక్టర్లు బండి రాజు గౌడ్, సుధాగాని మురళి గౌడ్, బత్తిని కేశవులు గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, పల్స రమేష్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నారగాని సమ్మయ్య గౌడ్, నారగాని పెద్ద రమేష్ గౌడ్, నారగాని చిన్న రమేష్ గౌడ్, బండారి వెంకన్న గౌడ్, బొమ్మగాని శ్యామ్ గౌడ్, నారగాని పెద్ద వెంకటేశర్లు గౌడ్, మోడెం యాకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వాతావరణానుకూల సాగుపై అవగాహన పెంచుకోవాలి

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి....ఆరుతడి పంటలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి... వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద....**



**నర్సంపేట, నేటిధాత్రి:** మారుతున్న వాతావరణ పరిస్థితులు, నీటి వనరుల లభ్యతకు అనుగుణంగా రైతులు పంటల సాగు విధానాన్ని మార్చుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. ఆదివారం నర్సంపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన నీటి వనరుల లభ్యత వర్షాభావ పరిస్థితులు మరియు ఆరుతడి పంటలపై రైతులతో వారు పాల్గొని రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించడమైనది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో 6 మండలాల పరిధిలోని రైతులు వర్షాభావ పరిస్థితుల దృశ్య ప్రభుత్వ నిర్దేశాల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలకు వెళ్లాల్సిందిగా వారు సూచించారు.నర్సంపేట నియోజక వర్గ పరిధిలో



మొత్తం 1,30 వేల ఎకరాల వ్యవసాయ సాగు చేస్తున్నాం అని, ఇట్టి సాగు పాకాల చెరువు,రంగయ్య చెరువు,మాదన్నపేట చెరువు కింద సాగుచేయడం జరుగుతుంది. మిగతా చిన్న చిన్న చెరువులు , బోర్ల ద్వారా పడుతున్నాయని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్ నినో ప్రభావం వలన మబ్బులు కనిపిస్తున్నాయి కాని ,వర్షాలు పడకపోవడం, లేదా అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ఆరుతడి పంటలు వేసుకోవాలని వారు పేర్కొన్నారు.చెరువుల కింద రైతులు అఖిలపక్షం కమిటీలను ఏర్పాటు చేసుకొని రానున్న కాలంలో రైతులు ఎలాంటి పంటలు పండించాలి అనే దాని కార్యచరణ ప్రణాళికలు చేయాలని అందుకు అధికార యంత్రాగం కృషి చేయాలని అన్నారు.యాసంగి ప్రణాళికలు కూడా సిద్ధం చేసేలా క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నీటి వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరు తడి పంటల సాగుపై శాస్త్రీయ సూచనలను పాటించాలని సూచించారు.వ్యవసాయం, ఉద్యానవనం, నీటిపారుదల, భూగర్భ జలాలు, వాతావరణ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను రైతులకు వివరించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.రైతులు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈసందర్భంగా ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి,నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ ఆనందం,ఇరిగేషన్ ఎస్.ఈ, సంబంధిత మండలాల తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన సర్పంచ్.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని. ఐదవ వార్డులు పాడైపోయిన బోరు మోటార్ను బాగు చేయించిన ఇందిరమ్మ కాలనీ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం రచన మధుకర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాటలు చెప్పే నాయకులు చాలామంది ఉంటారు కానీ మాట నిలబెట్టుకుని నాయకత్వం ప్రజల ఆశీర్వాదం పొందుతుందని. అలాగే. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గత సంవత్సరం నుండి పనిచేయకుండా ఉంటున్నా 38వ బ్లాక్ వద్ద మోటార్ బోరుని పున ప్రారంభం చేయడం జరిగిందని. ఈరోజు బోరు మోటర్ ప్రారంభశీ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ గెలిచిందని మీ నమ్మకం గెలిపించిందని. మీ ఆశీర్వాదం ఉంటే ప్రతి వార్డులో ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తానని. మన గ్రామాన్ని అందరం కలిసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని. గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు వేస్తూ ఎన్నికల సమయంలో మేము మాటఇచ్చామని. ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రజలకు ఇచ్చిన మాట కంటే పెద్దది ఏదీ లేదని. ఈరోజు బోరు మోటారు పునప్రారంభం మా మాటకు నిలువెత్తు నిదర్శనం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాగోని ఆంజనేయులు. గ్రామ ఉపసర్పంచ్ కొండ శ్రీకాంత్. వార్డు సభ్యులు రాగుల రోజా. కొండ భరత్. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకరి శ్రీనివాస్. కుసుమ హేమంత్. కుసుమ కుమార్. స్తంభం పెల్లి ఆంజనేయులు. రవి. శంకర్. మల్లికార్జున్. ౹ాఖ. కాజా. మహేష్. ప్రవీణ్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రీ సర్వే పనులను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేయాలి

**మల్లాపూర్, నేటిధాత్రి:**



▶▶జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

▶▶నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీల

సోమవారం మల్లాపూర్ మండలం నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.

ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు.నడికుడగ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులు, గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహరావు, తహసీల్దార్ రాంచందర్ , సర్వేయర్ కుమారస్వామి, సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి, జగిత్యాల చే జారీ చేయనైనది.

# అర్జుమంద్ మోజ్ సాదిఖ్, 2026 నీట్ (NEET) పరీక్షలో 516 మార్కులు ...



▶▶స్నేహితులు బంధువులు ఆ బాలుడిని ప్రోత్సహిం....

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ, సుప్రసిద్ధ మత పండితుడు హాఫిజ్ మౌలానా ముబీన్ అహ్మద్ ఖాస్మీ కుమారుడు అర్జుమంద్ మోజ్ సాదిఖ్, 2026 నీట్ (చీజుజు) పరీక్షలో 516 మార్కులు సాధించి విజయం పొందాడు. దీని ఆధారంగా అతనికి ప్రభుత్వంలో ఉచిత సీటు లభించనుంది. ఇన్షా అల్లా.ఈ శుభ సందర్భంలో, స్నేహితులు మరియు బంధువులు ఆ బాలుడిని ప్రోత్సహించడానికి పూలు, శాలువలు కురిపించారు మరియు మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేశారు.ఈ శుభ సందర్భంలో, స్నేహితులు మరియు బంధువులైన హాఫిజ్ ముహమ్మద్ రఫీ, అబ్దుల్ బాసిత్ సాహిబ్ దేశ్‌ముఖ్, అబ్దుల్ బాసిత్ సాహిబ్ రంఝోల్, అక్రమ్ పటేల్ సాహిబ్ మున్సిఫ్, అల్హాజ్ గౌస్ సాహిబ్ ముఅజ్జిన్ సాహిబ్, అయూబ్ ఖాన్ ఈద్గా కమిటీ, డా. జాన్సర్, ఆసిఫ్ ఎ టు జెడ్, నవీద్ కాంగ్రెస్, కృష్ణాపూర్ బీఆర్ఎస్ నాయకుడు ఆసిఫ్ పటేల్, జమీల్ ఖురేషి, సయ్యద్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకుడు అర్షద్, షహాబుద్దీన్ ఎం.బి. రౌఫ్, షహాబుద్దీన్ షేఖాపూర్ అందరూ ఆ బిడ్డ భవిష్యత్తు విజయవంతం కావాలని ప్రార్థించారు.

# సమాచారం లేకుండా షెడ్ల తొలగింపు సరైంది కాదు



▶▶పట్టణ అభివృద్ధి పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

▶▶గందె వెంకటేశ్వర్లు....

**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలో మున్సిపాలిటీ అధికారులు చేపడుతున్న షాపుల ముందు రేకుల షెడ్ల తొలగింపు చర్యలపై వ్యాపారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పరకాల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పేరుతో చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు.షాపుల ముందు ఎంత మేరకు షెడ్లు ఏర్పాటు చేసుకోవచ్చునే విషయంపై ముందుగానే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి,వ్యాపారులకు తగిన గడువు ఇవ్వాల్సి ఉండేదని పేర్కొన్నారు.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీసుల సమక్షంలో షెడ్లను తొలగించడం వల్ల వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రొక్లెయిన్‌లతో దుకాణాల ముందు ఉన్న సిమెంట్ కాంక్రీట్ నిర్మాణాలను తొలగించి మట్టిని తరలిస్తున్నారని,ఆ మట్టిని ఎక్కడికి తీసుకెళ్తున్నారు,అక్కడ చేపట్టబోయే అభివృద్ధి పనులు ఏమిటి అనే అంశాలపై మున్సిపాలిటీ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే వ్యాపారాలు మందగించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ చర్యలు మరింత భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తవ్విన ప్రాంతాలను ఎప్పుడు పూడుస్తారు, అక్కడ చేపట్టబోయే పనుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.పట్టణ అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని,వ్యాపారుల జీవనోపాధికి భంగం కలగకుండా మున్సిపాలిటీ వ్యవహరించాలని గందె వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రజల్లో నెలకొన్న సందేహాలపై అధికారులు అధికారికంగా స్పందించి వివరణ ఇవ్వాలని కోరారు.

# పేదింటి బిడ్డల పెద్ద దిక్కు.



**శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావన్**

**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం చింతల గట్టు గ్రామపంచాయతీ పరిధిలో బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటగా పూలమాల వేసి అంబేద్కర్ ఆశీస్సులతో దర్గాను సందర్శించి చర్చ్ కి వెళ్లి దైవానుగ్రహం పొంది పోచమ్మ తల్లిఅనుగ్రహం పొందడం జరిగింది మన ఊరు మన బిడ్డ మన స్థానికుడు మన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున కొడుకు నిర్మించిన ఓ అద్భుతమైన రూపకల్పననే ఈ శాంతి ఫౌండేషన్. కోల్పోయిన దాని విలువ ఎంత అనేది పోగొట్టుకున్న వాళ్లకే తెలుస్తుందని ఈ సందర్భంగా తన తల్లి శాంతమ్మ జ్ఞాపకం చేసుకున్నారు మనం ఎవరికీ ఏది ఇస్తామో తిరిగి అదే మనకు వస్తుందని కన్నతల్లి ఆశయం నెరవేర్చడంలో నిజమైన విజయం ఉందని చింతల గట్టు గ్రామపంచాయతీ దగ్గర జరిగిన సమావేశంలో శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. దానం చేసే చేతులే సమాజానికి నిజమైన సంపదని పేదింటి బిడ్డలకు పెద్దదిక్కుగా నిస్వార్థమైన సేవ ప్రేమికుడిగా మీ ముందుకు ఈ చిరుకానుకలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో కడు పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ రోజువారి అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు డప్పుల దరువులతో ఆటపాటలతో గ్రామంలో ఉన్న అన్ని కులాలను ఏకం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ గారు ఉప సర్పంచ్ ఖలీల్ భాషా గారు మరియు వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు మరియు బీమ్ ఆర్మీ టీం పాల్గొన్నారు ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ గారిని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఎస్ఐఆర్ విజయవంతనికి జిల్లా మండల ఇన్చార్జిలకు బాధ్యతలు

▶▶కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులకు మండల ఇన్‌చార్జ్‌లుగా బాధ్యతలు అప్పగించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రతి మండల ఇన్‌చార్జ్ తమకు కేటాయించిన మండలంలో బూత్ స్థాయి వరకు సమన్వయం చేస్తూ, బీఎల్ఏలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రతి రోజు జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, ఎదురయ్యే సమస్యలను వెంటనే జిల్లా కమిటీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి బూత్‌లో అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు చేయడం, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, అవసరమైన దరఖాస్తులను సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పార్టీ ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకొని పూర్తి బాధ్యతతో పనిచేసి, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని జిల్లాలో ఆదర్శవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ఇన్‌చార్జ్‌లు, బీఎల్ఏలు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు

# పెదింటి బిడ్డల పెద్దదిక్కు శాంతి ఫౌండేషన్



తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్

**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం చింతల గట్టు గ్రామపంచాయతీ పరిధిలో బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటగా పూలమాల వేసి అంబేద్కర్ ఆశీస్సులతో దర్గాను సందర్శించి చర్చ్ కి వెళ్లి దైవానుగ్రహం పొంది పోచమ్మ తల్లిఅనుగ్రహం పొందడం జరిగింది మన ఊరు మన బిడ్డ మన స్థానికుడు మన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున కొడుకు నిర్మించిన ఓ అద్భుతమైన రూపకల్పననే ఈ శాంతి ఫౌండేషన్. కోల్పోయిన దాని విలువ ఎంత అనేది పోగొట్టుకున్న వాళ్లకే తెలుస్తు

# వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు 21 న బహిరంగ వేలం

▶▶నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి....

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం మంగళవారం (జూలై 21) నిర్వహించనున్నట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. వరంగల్ రూరల్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో ఈ బహిరంగ వేలం నర్సంపేటలో జరుగుతుందని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ఉదయం 9 గంటలకు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ లో హాజరుకావాలని కోరారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు.. ప్రమాదం జరిగితే బాధ్యులెవరు

▶▶రోడ్డు విస్తరణతో ఐదు అడుగుల ఎత్తులోకి దిగివచ్చిన ఎల్‌టీ లైన్లు..



**నడిగూడెం, నేటిధాత్రి:** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురం--చాకిరాల బ్రిడ్జి వద్ద రోడ్డు విస్తరణ పనులతో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. రోడ్డు ఎత్తు పెంచడంతో బ్రిడ్జి సమీపంలోని ఏజీయల్ ట్రాన్స్‌ఫార్మర్‌కు చెందిన ఎల్‌టీ విద్యుత్ వైర్లు సుమారు ఐదు అడుగుల ఎత్తులో ఉండటంతో వాహనదారులు, పాదచారులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితిపై స్థానిక రైతు మార్శెట్టి నరసింహారావు స్పందిస్తూ.. ప్రమాదం సంభవించకముందే విద్యుత్ శాఖ, రోడ్డు విస్తరణ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి వైర్ల ఎత్తును పెంచాలని కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వెల్లుల్ల గ్రామంలో జెడ్‌పిఎస్ స్కూల్ లో బాలసభ



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** వెల్లుల్ల గ్రామంలో గ్రామ బాల సభ జెడ్పిఎస్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు తిరుపతి ఉప సర్పంచ్ రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి నారాయణ మెడికల్ ఆఫీసర్ అంజిత్ రెడ్డి మరియు హెచ్‌ఎం ఇంచార్జి రవీందర్. మరియు వార్డు మెంబర్స్ భూమేష్ .ముబీన్ రాజ్ కుమార్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు మరియు స్కూల్ టీచర్లు ఐకెపి తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జాప్యంపై గళమెత్తిన జర్నలిస్టులు



▶▶"చలో కలెక్టరేట్' విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే హెచ్-143 పిలుపు....

▶▶ఇల్లంతకుంటలో సభ్యత్వ నమోదు -- జిల్లా వ్యాప్తంగా ఐక్యతకు నాంది...

▶▶జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా...

**ఇల్లంతకుంట, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఉద్యమ కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ నెల 21వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఇల్లంతకుంట మండల ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ఆలస్యం కావడంతో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యతే బలమని, సంఘం చేపట్టే ఉద్యమాలకు ప్రతి పాత్రికేయుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పరుశురాం, జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రసూల్, జిల్లా కమిటీ సభ్యుడు కమటాల విజయ్, వేములవాడ ప్రధాన కార్యదర్శి అలీ, సీనియర్ పాత్రికేయుడు మోహన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకవైపు సంఘాన్ని బలోపేతం చేస్తూనే, మరోవైపు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ఇల్లంతకుంటలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం, వెంటనే చేపట్టనున్న "చలో కలెక్టరేట్" పిలుపు జిల్లాలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసే చర్యగా భావించవచ్చు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కావాలని జర్నలిస్టుల నుంచి వస్తున్న డిమాండ్‌కు ఈ నిరసన కార్యక్రమం కీలక వేదికగా మారే అవకాశం ఉంది.

# సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



▶▶25వ వార్డులో కాంగ్రెస్‌లో చేరిన యువకులు...

▶▶ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండాలని నాయకుల పిలుపు...

**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వార్డు అధ్యక్షుల నియామక ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని 25, 26, 37, 38వ వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తూ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 25వ వార్డులో ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన వడ్నాల శ్రీనివాస్ తన అనుచర యువకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నాయకులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకే వార్డు అధ్యక్షులుగా అవకాశం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి, ప్రజల్లో పార్టీపై మరింత విశ్వాసం పెంచేలా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) అందజేసిన ఫారాలను తప్పనిసరిగా నింపి అధికారులకు అందజేయాలని, గడువులోగా పూర్తి చేయని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. కార్యకర్తల అభిప్రాయాలను పరిశీలించి, త్వరలోనే అర్హులైన నాయకులకు ఆయా వార్డుల అధ్యక్ష బాధ్యతలు అప్పగించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాగుల జగన్,వేముల దామోదర్ , సామల రోజా, వేముల దామోదర్, మేకల కమలాకర్, గొరిటాల, కుడికాల రవి, తాటికొండ శ్రీనివాస్, చిప్ప పెంటయ్య, కోడూరి దత్తు, తాటికొండ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు...

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ....




**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాల 2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి లేదా ప్రభుత్వ అనుమతి లేకుండానే విద్యార్థులను చేర్చుకుని తరగతులు నిర్వహిస్తోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అఫిలియేషన్ ప్రక్రియ పూర్తయినప్పటికీ నిబంధనలను పాటించని, తగిన మౌలిక వసతులు లేని కొన్ని కళాశాలలకు అనుమతులు లభించలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో అనుమతి లేకుండా తరగతులు నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్యగా అభివర్ణించారు. ప్రస్తుతం మొదటి సంవత్సరం విద్యార్థులు అనుమతి లేని కళాశాలలో చదువుతుండటంతో వారి విద్యాభవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, రెండో సంవత్సరం విద్యార్థులను ఇతర ప్రభుత్వ కళాశాలలకు బదిలీ చేసే పరిస్థితి తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాలలో అడ్మిషన్ తీసుకునే ముందు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి అధికారిక వెబ్‌సైట్‌లో కళాశాల అఫిలియేషన్, అనుమతుల వివరాలను పరిశీలించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ,విద్యామండలి గుర్తింపు పొందిన కళాశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు.

# బసవేశ్వర్ గుడిలో .. వర్షాల కోసం పూజలు...



**జహీరాబాద్, నేటిధాత్రి:** తొలకరితో మురిపించిన వానలు మళ్లీ ముఖం చాటేశాయి. కోటి ఆశలతో విత్తులు నాటిన రైతన్నలు వర్షాల కోసం ఆకాశంకేసి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఝరాసంగం మండల బోరేగా గ్రామ ప్రజలు వరుణుడు కరుణించాలని, సమృద్ధిగా వానలు కురవాలని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని బసవేశ్వర్ గుడిని పూజలు చేశారు. సమస్త జీవకోటి బతకాలంటే రైతన్న పండించిన పంటలే జీవనాధారం. అలాంటి పంటలు పండాలంటే వర్షాలే దిక్కు. వానలు సకాలంలో కురవకపోవడంతో రైతన్న ఆగమాగం అవుతున్నాడు. రైతులకు దేవుడే దిక్కు. అందుకే ఆ భగవంతుడిని నీళ్లతో నింపి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామ సర్పంచ్ నాగేందర్ పటేల్ గ్రామ పెద్దలు కలిసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లన్న, బగ్గి రాజు, అమృత్ పటేల్, ఆర్ సుభాష్, పిల్లడు బసవరాజ్, గళ్ళ బసవరాజ్, మహేందర్ అమృత్ పటేల్, ఆర్ వీరన్న, మంగళ దర్శత్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

▶▶జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం...



**పరకాల, నేటిధాత్రి:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం(ఎన్‌డీడీ)సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పరకాలలో హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ విద్యార్థులకు నులి పురుగుల నివారణ ప్రాధాన్యతను వివరించి, స్వయంగా మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. నులి పురుగుల కారణంగా ఎదుగుదల మందగించడం, రక్తహీనత, పోషకాహార లోపం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ టి. భీమ్‌రావు, అధ్యాపకుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ చౌక్, సూపర్ బజార్ చౌరస్తా, ఆదివారం సంత, ప్రధాన కూడళ్ల వద్ద స్పీడ్ బేకర్లు లేకపోవడంతో జరుగే ప్రమాదాలను గమనించిన మున్సిపల్ సిబ్బంది ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు రోడ్లపై రంబల్ స్ట్రిప్స్ లను సోమవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్ళలో స్పీడ్ బేకర్లు లేకపోవడంతో గతంలో చాలా ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాలున్నాయని, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాట్లతో వాహనదారులు ముందే పసిగట్టి నెమ్మదిగా వెళ్లేందుకు చాలా ఉపయోగ పడతాయని తద్వారా రోడ్ ప్రమాదాలను చాలా వరకు అరికట్టవచ్చని మున్సిపల్ అధికారులు తెలిపారు. రంబల్స్ స్ట్రిప్స్ ఏర్పాటుతో పట్టణ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ, క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ కు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ప్రజావాణిలో 9 అర్జీల స్వీకరణ

▶▶సత్వర పరిష్కారానికి అధికారులకు ఆర్డీవో ఆదేశాలు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పరకాల డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 9 అర్జీలు స్వీకరించారు. అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, వాటిని నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి అర్జీపై సత్వర చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేములూరు పోడు భూముల బాధితులపై దాడిని ఖండించిన ఏఐకేఎంఎస్




**నర్సంపేట, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మనుబోతులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని వేములూరుపాడు పోడు భూముల వద్ద ఆదివాసీ మహిళలపై అటవీ శాఖ సిబ్బంది దాడి చేశారంటూ అఖిల భారత రైతు సంఘం నాయకులు ఖండించారు. ఈ ఘటనపై నర్సంపేటలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో సోమవారం గట్టి కృష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జక్కుల తిరుపతి మాట్లాడుతూ, తరతరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో విత్తనాలు నాటుతున్న సమయంలో జేసీబీలతో ట్రెంచ్‌లు వేయడానికి వచ్చిన అటవీ శాఖ అధికారులు అడ్డుకున్న ఆదివాసీ మహిళలపై విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో మడకం గంగమ్మ, సలవం జ్యోతి, మడకం సీతమ్మ, సోడి సాయమ్మ, కణితి సారమ్మ, పూనెం రామలక్ష్మి గాయపడినట్లు తెలిపారు. పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టం వంటి నిబంధనలు ఆదివాసీలకు ఆచరణలో అమలు కావడం లేదని విమర్శించారు. ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయినప్పటికీ ఐటీడీఏ, సంబంధిత అధికారులు స్పందించలేదని ఆరోపించారు. బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా కేసులు నమోదు చేయలేదని, అటవీ శాఖ ఫిర్యాదులకే ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. గాయపడిన మహిళలకు న్యాయం జరిగేలా మానవ హక్కుల కమిషన్‌తో పాటు అవసరమైతే ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని తెలిపారు. పోడు భూముల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ నాయకులు భద్రాజీ, లక్ష్మక్క, సారయ్య, ప్రదీప్, ఇట్టబోయిన రవి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.



**కమలాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం, హెల్త్ కార్డు మరియు పెన్షన్ సదుపాయం కల్పించాలని కమలాపూర్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది, సోమవారం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కేకే కమిటీ నిర్వహించిన సమావేశంలో కమలాపూర్ మండల ఉద్యమకారులు పాల్గొని కమిటీకి ఉద్యమకారుల డిమాండ్లు సలహాలు అందించారు దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ కాలంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కార్డులు అందజేయాలని ప్రతి ఉద్యమకారులకి జీవితాంతం పెన్షన్ సౌకర్యం అందించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమలాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు మౌటం సంపత్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ లతోపాటు నాయకులు తడక శ్రీకాంత్, ధర్మల సదానందం, తుమ్మ శోభన్ బాబు, కొలిపాక రమాకాంత్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయాలి




25న హైదరాబాద్‌లో నిర్వహణ.. పోస్టర్ ఆవిష్కరణ....

**వరంగల్, నేటిధాత్రి:** సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ నాగన్న సంతాప సభను ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో పార్టీ, ప్రజాసంఘాల నాయకులతో కలిసి సంతాప సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ సభకు అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి సతీష్ చందర్, సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.వి. చలపతిరావు, అప్పునూరి మధు, ప్రొఫెసర్ వినయ్ బాబు తదితరులు ప్రసంగిస్తారని చెప్పారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విప్లవ సాంస్కృతిక సంఘాల కళా ప్రదర్శనలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. సాంస్కృతిక, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ నగర కార్యదర్శి బన్న నర్సింగం, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంధ్రతి హరిబాబు, పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్‌తో పాటు మన్నే కరుణాకర్, బండి వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

ఈ నెల 22 వరకు దరఖాస్తుల స్వీకరణ:ప్రిన్సిపాల్ మల్లం నవీన్....



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో 2026–27 విద్యా సంవత్సరానికి వివిధ విభాగాల్లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. వృక్షశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, క్రాప్ ప్రొడక్షన్, డైరీ సైన్స్, అర్థశాస్త్రం, చరిత్ర, భౌతికశాస్త్రం, రాజనీతి శాస్త్రం, తెలుగు విభాగాల్లో ఒక్కో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టును భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు సంబంధిత విభాగంలో పీజీ పూర్తి చేసి ఉండాలని, ఓసీ, బీసీ అభ్యర్థులకు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్, స్లెట్ వంటి అదనపు అర్హతలతో పాటు బోధన అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాలతో ఈ నెల 22వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ సూచించారు.

## బెల్ట్ షాపులు మూసివేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి

గ్రామపంచాయతీ తీర్మా నానికి పట్టింపులేదా!
స్థానిక అధికారులు, ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమా!



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లో గ్రామపంచాయతీ బెల్ట్ షాపులను మూసివేయాలని పాలకవర్గం తీర్మానం చేసి రెం డు నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్య లు తీసుకోలేదని జిల్లా కలెక్ట ర్ కి వినతి పత్రం అందజేశారు.మండల కేంద్రంలో మద్యం బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా అమ్ముతున్నారని, ముఖ్యంగా యువత మరియు దినసరి కూలీలు మద్యం సేవిస్తూ కుటుంబాలు నాశనం చేసుకుంటున్నారు గ్రామపంచా యతీ తీర్మానానికి వ్యతిరే కంగా మద్యం షాపుల నిర్వ హిస్తే 5000 జరిమానా విధి స్తామని తెలిపినప్పటికీ తీర్మా నాన్ని ఏమాత్రం లెక్కచేయ కుండా అధికారుల అండదం డలతో మరింత విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను జోరుగా సాగుతోందని,పాలకవర్గం తీర్మానం చేసి ఎంపిఓకి పంపి నప్పటికీ ఈ విషయంపై ఎ లాంటి స్పందనలేదని ఇది స్థానిక అధికారుల నిర్లక్ష్యమా! లేక ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమా! అనేది అర్థం కావడంలేదని తెలియజేశారు. ప్రధాన కూడ లిలో యువత మద్యం సేవి స్తూ స్త్రీలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని, కుటుంబాలను సైతం లెక్కచే యకుండా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. ఎక్సైజ్ అధికా రులు మండలానికి దాదాపు గా 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్న గుడుంబా స్థావ రాలపై దాడి చేస్తున్నారు కానీ, మండల కేంద్రంలో ఈ బెల్ట్ షాపులపై ఎందుకు చర్య లు తీసుకుంటాలేరో సందే హంగా ఉందని తెలి పారు. యువత పక్క ద్రోవ పడకుం డా చెడు అలవాట్లకు దూరం గా ఉండాలంటే తక్షణమే మండల కేంద్రంలో ఉన్న బెల్ట్ షాపులను మూసివేసే విధం గా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఇట్టి విషయం పై వెంటనే స్పందిం చిన కలెక్ట ర్ ఎక్సైజ్ శాఖతో ఈ సమస్య కు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్య క్షులు మారెపల్లి క్రాంతి కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేపల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు మారేపల్లి సుధా కర్ పాల్గొ న్నారు.

## యువతకు ఉద్యోగం,ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం-బ్రాహ్మణపల్లి యుగంధర్.




**కరీంనగర్, నేటిధాత్రి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వ యువజన వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని యుగంధర్ పిలుపునిచ్చారు.
అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు పోలోజు రంజిత్ అధ్యక్షతన బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. ఈసందర్భంగా బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ గత పన్నేండు సంవత్సరాలుగా యువతకు ఉపాధి ఉ ద్యోగం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి పన్నేండు సంవత్సరాలైనా కానీ కనీసం కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.
కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బలహీన పరుస్తూ కాంట్రాక్టు కన్నా అవుట్సోర్సింగ్ విధాలను ప్రోత్సహిస్తూ శాశ్వత ఉద్యోగ అవకాశాలను కుదిపేస్తుందని ప్రభుత్వ రంగ ఉద్యోగాల నియామకాలను పూర్తిగా తుంగలో తొక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ ప్రైవేటికరణ నియామకలలో జాప్యం,విద్యా వైద్య రంగాల వాణిజ్య కరణ వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. ఏఐవైఎఫ్ యువజన సంఘాన్ని కరీంనగర్ జిల్లాలో గ్రామ గ్రామాన నిర్మాణం చేసి యువతను ఏఐవైఎఫ్ లో చేర్పించాలన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం కార్యకర్తలు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం యువజన సంక్షేమానికి ప్రత్యేకమైన సమగ్ర విధానం అమలు చేయలేదని బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నూతన ఉద్యోగాల కల్పన లేదని బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల కల్పన లేకపోవడం వల్ల నిరుద్యోగం తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోయిందని కానీ యువజన సమ్మేళనం పెట్టి మేము ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం సిగ్గుచేటైన చర్య అని ఆయన విమర్శించారు. సోమవారం ఢిల్లీలో నీట్ ప్రశ్నాపత్రశీ లీకేజీ కారకులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని యువత పార్లమెంట్ కి తరలితే వారిపై పోలీసులు భాష్ప వాయువులు ప్రయోగించి, వాటర్ క్యాన్లను ఉపయోగించి లాఠిఛార్జ్ చేయడాన్ని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిభోసుల సంతోష్ చారి,ఉపాధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి పినమల్ల ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి.



▶▶కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్.,,,

కమలాపూర్ , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కమలాపూర్ ప్రభుత్వ వైద్యులను కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ కోరారు. ఆయన సోమవారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వైద్య సేవల పై ఆరా తీశారు. అనంతరం వైద్యశాల సూపరిండెంట్ చందు, వైద్యాధ్యాధికారి నాగరాజుల తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకన్నారు. ఆస్పత్రులకు వచ్చే పేదలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజల ఆరోగ్య సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రజలను ఆరోగ్య సంరక్షణతో చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనుకుంట్ల అరవింద్, పచ్చిమట్ల కుమారస్వామి,బైరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల ఎస్ ఎఫ్ఐ కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా దొమ్మటి విశ్వంత్



**పరకాల, నేటిధాత్రి:** ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యా రంగ సమస్యలు,విద్యార్థుల హక్కులు,ప్రభుత్వ విద్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుబొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో కళాశాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దొమ్మటి విశ్వంత్,ప్రధాన కార్యదర్శి గా సిలువేరు రేవంత్ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైనా ప్రెసిడెంట్ దొమ్మటి విశ్వంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని,కళాశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల,నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడానికి పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్,నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నస్పూర్‌లో ఘనంగా ఆషాఢ బోనాల జాతర



**నస్పూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం 34వ డివిజన్‌లో పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 4వ వార్షిక ఆషాఢ బోనాల జాతర ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తల్లి విగ్రహం నుంచి పోచమ్మ ఆలయం వరకు డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ నృత్యాల నడుమ బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది.మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించగా,జోగినులు భక్తులను ఆశీర్వదించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు,హారతులు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.భక్తులకు నిర్వాహకులు తాగునీరు,ప్రసాదం తదితర సౌకర్యాలు కల్పించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ బోనాల జాతర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## వీధి కుక్కలను తరలించిన మున్సిపల్ అధికారులు



**నస్పూర్, నేటిధాత్రి:** నస్పూర్‌లో వీధి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలైన ఘటనపై నేటి ధాత్రి లో శనివారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.సోమవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి సంబంధిత ప్రాంతంలోని వీధి కుక్కలను పట్టుకుని తరలించారు.వీధి కుక్కల సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న మున్సిపల్ అధికారులకు స్థానికులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఇకపై కూడా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## శ్రీ కుంకువేశ్వర స్వామి ఆలయంలో పాపిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని శ్రీ కుంకువేశ్వర స్వామి ఆలయంలో పాపిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.
భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు పారిశుద్ధ్యం పై అవగాహన కలిగి ఉండాలి


సర్పంచి రామకృష్ణ గౌడ్..



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండలం బోర్నపల్లి గ్రామంలో సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు బుట్టలలో వేయాలి అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అందరూ పారిశుద్ధంపై అవగాహన కలిగి ఉండాలి చెత్తను తడి పొడి చెత్తను వేరువేరుగా గ్రామపంచాయతీ ఇచ్చిన బుట్టలలో వేయాలి గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు చెత్తను ట్రాక్టర్ లో వెయ్యాలి. అలా వేయకుండా మురికి కాలువలో చేతను వేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి సిబ్బంది పాల్గొన్నారు

## అతిథి అధ్యాపకుల నియామకానికై దరఖాస్తులు ఆహ్వానము

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. రమణ రావు...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు-1, ఇంగ్లీష్-1, పొలిటికల్ సైన్స్-1, కంప్యూటర్ సైన్స్-1, జంతుశాస్త్రం-1, భౌతిక శాస్త్రం-1లను బోధించుటకు అతిథి అధ్యాపకులను నియమించుటకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. రమణ రావు తెలియజేశారు.సంబంధిత సబ్జెక్టులో 55% ఎస్సీ ఎస్టీ వారికి 50%) మార్కులతో పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులు. అదేవిధంగా నెట్టు సెట్టు పి హెచ్ డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.ఈ నెల 22వ తేదీ బుధవారం రోజు బయోడేటా తో పాటు ఒరిజినల్ ఒక జత జిరాక్స్ ధ్రువీకరణ పత్రాలతో డెమో మరియు ఇంటర్వ్యూ కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11.00 గంటలకు హాజరు కావలసిందిగా ప్రిన్సిపాల్ సూచించారు.

## రెండు నెలలు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు అందలేదు





కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల, నేటిధాత్రి:** పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విమర్శించారు.తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పేద విద్యార్థులకు యూనిఫాంలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అయితే ఇప్పటికీ వేలాది మంది విద్యార్థులు యూనిఫాంలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పెండింగ్‌లో ఉన్న యూనిఫాంలను వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, బల్యాల ప్రవీణ్, వి. ఋషి కుమార్, జి. మహి చరణ్, టి. మణి చరణ్, బి. సిద్ధార్థ్, కె. శశాంక్, వి. అక్షయ్ పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుపై కలలు కనాలి


కలల సాకారం కోసం నిరంతరం శ్రమించాలి: డీఎస్పీ నాగేంద్ర చారి




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ కళాశాల తెలంగాణ ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన డిఎస్పి నాగేంద్ర చారి. మాట్లాడు తూ. విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండాలని ఉజ్వల భవిష్యత్తుపై కలలు కణాలని విద్యార్థుల కదలికలపై అధ్యాపకులు నిరంతరం నిఘ. ఉంచాలని. ముఖ్యంగా యువత విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తమ లక్ష సాధనకై నిత్యం శ్రమించాలని. డ్రగ్స్. గంజాయి. వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని కుటుంబాన్ని. భవిష్యత్తును నాశనం చేస్తాయని. విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘ ఉంచాలని. ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రీయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని. సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా. వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యం కావాలని. తెలియజేస్తూ. జిల్లాలో డ్రగ్స్ మీద గంజాయి విక్రయం రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిపిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కి లేదా. తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్ లైన్. కి.8712671111. సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని. ఈ సందర్భంగా హామీ ఇస్తూ. భవిష్యత్తులో పిల్లలు తమ తల్లిదండ్రులు. కన్న కలలను నిజం చేయాలని. మంచి చదువులు చదువుకొని భవిష్యత్తులో స్థిరపడాలని. ఎలాంటి దుర అలవాట్లు లేకుండా దురఅలవాట్లకు దూరంగా ఉండాలని. ఈ సందర్భంగా విద్యార్థులను యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ లీగల్ టీం. డి.ఎస్.పి ఉపేందర్. సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి. ఎస్సై ఉపేంద్ర చారి. పోలీస్ సిబ్బంది కళాశాల ఉపాధ్యాయుల బృందశీ. తదితరులు పాల్గొన్నారు

# స్వాగతం పలుకుతున్న ఆహ్లాదకర హరిత తోరణాలు

**▶▶వనంపల్లి మాజీ సర్పంచ్ చిన్న సంగయ్య దూరదృష్టికి గ్రామస్తుల ప్రశంసలు...**

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం:మండలంలోని వనంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ చిన్న సంగయ్య తన పదవీకాలంలో చేపట్టిన హరిత హారం కార్యక్రమం నేడు గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. గ్రామానికి ఇరువైపులా ఉన్న ప్రధాన రహదారుల వెంట ఆయన ఆధ్వర్యంలో నాటిన మొక్కలు ప్రస్తుతం పెద్ద పెద్ద వృక్షాలుగా ఎదిగి, గ్రామంలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ సహజసిద్ధమైన హరిత తోరణాల మధ్య స్వాగతం పలుకుతున్నాయి.
వర్షాకాలంలో ఈ చెట్లు మరింత పచ్చదనంతో కళకళలాడుతూ, రహదారిపై ప్రయాణించే వారికి చల్లని నీడను అందిస్తున్నాయి.
పక్షుల కిలకిలరావాలు,పచ్చని చెట్ల సోయగం,ప్రకృతి అందాలు కలసి గ్రామ ప్రవేశాన్ని ఎంతో ఆహ్లాదకరంగా మార్చాయి. గ్రామంలోకి అడుగుపెట్టిన వారెవరైనా ఈ ప్రకృతి అందాలను చూసి ముగ్ధులవుతున్నారు.పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చెట్లను నాటి వాటి సంరక్షణకు కృషి చేసిన మాజీ సర్పంచ్ చిన్న సంగయ్య దూరదృష్టిని గ్రామస్తులు కొనియాడుతున్నారు. అప్పట్లో నాటిన చిన్న మొక్కలు నేడు భారీ వృక్షాలుగా మారి గ్రామానికి పచ్చని కిరీటంలా నిలవడం ఆనందంగా ఉందని వారు పేర్కొంటున్నారు. అలాగే పల్లె ప్రకృతి వనంలో కూడా పలు రకాల మొక్కలను నాటడంతో ప్రస్తుతం అవి పెరిగి పెద్దయ్యాయి."చెట్లు నాటడమే కాదు, వాటిని కాపాడితేనే ఫలితం ఉంటుందనే విషయాన్ని చిన్న సంగయ్య నిరూపించారు.ఆయన కృషి వల్ల వనంపల్లి గ్రామానికి ప్రకృతి అందాలు మరింత ఇనుమడించాయి"అని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత సర్పంచ్ మల్లన్న పటేల్ కూడా హరితహారం కింద పచ్చదనాన్ని పెంపొందించేందుకు రోడ్ల వెంట మరిన్ని చెట్లను పెంచాలని గ్రామస్తులు సూచిస్తున్నారు.ప్రస్తుతం ఈ హరిత వాతావరణం గ్రామ సౌందర్యాన్ని పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలుస్తూ,ఇతర గ్రామాలకు కూడా స్ఫూర్తిదాయకంగా మారింది.

# వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి... రైతుల శ్రమ తగ్గించడానికి

**▶▶యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, వరంగల్ ఆధ్వర్యంలో కేసముద్రంలో 11 గ్రామాల రైతులకు ఘనంగా పవర్ స్ప్రే పంపుల పంపిణీ.**



**కేసముద్రం, నేటిధాత్రి:** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మరియు యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ట్రస్ట్ సహాయ సహకారాలతో కార్పోరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) ని దృష్టిలో ఉంచుకొని కేసముద్రంలో 300 ల రైతులకు ఉచితంగా ఫెర్టిలైజర్ పవర్ స్ప్రే పంపుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.



వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి మరియు రైతుల శ్రమను తగ్గించడానికి బ్యాంక్ చేపట్టిన ఈ సత్కార్యం స్థానిక రైతుల్లో హర్షోల్లాసం నింపింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేసారు. అలాగే యూనియన్ బ్యాంక్ వరంగల్ రీజినల్ మేనేజర్ జి. కమలాకర్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రసంగిస్తూ యూనియన్ బ్యాంక్ సేవలను కొనియాడారు. యూనియన్ బ్యాంక్ తో కలిసి సర్కారు వారు దేశానికి సేవలు అందిస్తాము అని చెప్పారు. హుస్సేన్ నాయక్ ని సత్కరించి, రీజనల్ హెడ్ జీ. కమలాకర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ద్వారా చేసే ఎన్నో సామాజిక సేవల గురించి చెప్పారు. రైతుల పురోగతి మరియు వారి సంక్షేమం కోసం బ్యాంకు నిరంతరం ప్రయత్నం చేస్తూ ఉంటుంది అని చెప్పారు. అన్ని గ్రామాల సర్పంచులు మరియు సర్కారు అధికారులకు యూనియన్ బ్యాంక్ లో సర్కారు ఖాతాలు తెరిచి బ్యాంకు నుండి సేవలు అందుకోమని సెలవిచ్చారు.తదుపరి, కమలాకర్ ని హుస్సేన్ నాయక్, సత్కరించారు.రీజనల్ ఆఫీస్ నుండి మరియు బ్రాంచిల నుండి యూనియన్ బ్యాంక్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో 1000 కి పైగా రైతులు పాల్గొన్నారు.బ్యాంక్ సామాజిక సేవలను కొనియాడుతూ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

# లంచాలు అడిగితే చెట్టుకు కట్టేస్తాం: కుమార్ నాయక్

**గ్రామాల అభివృద్ధిని చూసి.. బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుంది: శంకర్ నాయక్**



**జడ్చర్ల, నేటిధాత్రి:** గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల మంజూరులో కొందరు అధికారులు లంచాలు డిమాండ్ చేస్తున్నారని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుమార్ నాయక్ ఆరోపించారు. లంచాలు అడిగే అధికారులను ఉపేక్షించేది లేదని, అవసరమైతే చెట్టుకు కట్టేస్తామని హెచ్చరించారు. సోమవారం జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు పూర్తయినా.. నాణ్యత పేరుతో బిల్లులను నిలిపివేస్తూ సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశాన్ని ఇటీవల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, లంచాలు డిమాండ్ చేసే అధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. అధికారులు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని, అవినీతికి పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**▶▶ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ..** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయని గ్రామీణాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసి చూపించిందన్నారు. గ్రామాల అభివృద్ధి చూసి బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల పనులు చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు డీజే శ్రీను, మండల ఓబీసీ అధ్యక్షుడు పొట్లపల్లి యాదయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ 88 శాతం పూర్తి:ఎమ్మార్వో



**నడిగూడెం, నేటిధాత్రి:** మండలం లో ఓటర్ల సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ఇప్పటివరకు 88 శాతం పూర్తయినట్లు తహసిల్దార్ ఎల్. మంగ తెలిపారు. ఇంకా 12 శాతం మంది ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. మండలంలో 29 పోలింగ్ బూత్ లు ఉన్నాయని ప్రతి బూత్ పరిధిలో బి ఎల్ వో లు అందుబాటులో ఉన్నందున వారి వద్దకు వెళ్లి ఫారాలను అందజేసి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్లకు సమాచారం ఇస్తున్నప్పటికీ స్పందించడం లేదని లేని పక్షంలో ఓట్లు కోల్పోతారని అన్నారు. ఓటర్లు స్పందించి వెంటనే బిఎల్ఓ లను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

# ఖమ్మం జిల్లా దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలకు విద్యా సామగ్రి పంపిణీ



**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చిలకలగుంపు మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తూరు పాఠశాలల విద్యార్థులకు ఖమ్మం జిల్లాకు చెందిన దాతలు ఆయుర్వేద వైద్యులు డా. కాళహస్తి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ (అమెరికా) శ్రీ వి.వి. యేసు రెడ్డి, కె. సూర్యనారాయణ, బి. బావ సింగ్ సంయుక్తంగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఒక సౌండ్ బాక్స్‌ను విరాళంగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మంజుల, అనంతారం కాంప్లెక్స్ హెచ్ఎం సీ హెచ్. వసంతరావు, చిలకలగుంపు, కొత్తూరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ సీఆర్పీ విష్ణు, వై. సర్వేశ్వరరావు, కె. సూర్యనారాయణ, బి. బావ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి మంజుల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ఖమ్మం జిల్లా దాతలకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**▶▶పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత ఌ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**▶▶ప్రజావాణి పిర్యాదుల సంఖ్య : 91**



**జగిత్యాల, నేటిధాత్రి:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత అదేశించారు.
సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

**▶▶ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ....**



పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ చర్యలు తీసుకోబడునని చేయుబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి కళాశాలలో వెంటనే పరీక్షలు నిర్వహించాలి



**పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాస్తారోకో..విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని హెచ్చరిక....**

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట డివిజన్‌లోని జయముఖి ఇంజినీరింగ్ కళాశాలలో పెండింగ్‌లో ఉన్న ప్రాక్టికల్స్, సెమిస్టర్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ, కళాశాలకు అటానమస్ హోదా ఉన్నప్పటికీ గత రెండు నెలలుగా విద్యార్థులకు ప్రాక్టికల్స్, సెమిస్టర్ పరీక్షలు నిర్వహించకుండా వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ట్యూషన్, హాజరు, అడ్మిషన్, ట్రావెలింగ్, లైబ్రరీ, టెస్టులు, సర్టిఫికెట్ల పేరిట విద్యార్థుల నుంచి వివిధ రకాలుగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ పరీక్షలు నిర్వహించకపోవడం దారుణమన్నారు. ఈ సమస్యపై కలెక్టర్, సంబంధిత విద్యాశాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడంతోనే విద్యార్థులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం, కళాశాల యాజమాన్యం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న సెమిస్టర్ పరీక్షలు, ప్రాక్టికల్స్ నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు సిద్ధు, సుభాష్ చంద్రబోస్, రాకేష్, ఉషాకిరణ్‌తో పాటు జయముఖి కళాశాల విద్యార్థులు స్పందన, కీర్తి, వైశాలి, శ్వేత, కిషోర్, కళ్యాణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ, ఎన్ఐటీ లలో సీట్లు సాధించిన గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు



**నెక్కొండ, నేటిధాత్రి:** దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విదుదల విద్యాసంస్థలు ఐఐటీ, ఎన్ఐటీలలో సీట్లు సాధించిన నెక్కొండ మండలకేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు నూతన్ వర్మ, సహజల్ యోధన్ శాస్త్రి లను మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ సోమవారం ఘనంగా సన్మానించారు. నూతన్ వర్మ ఐఐటి ధార్వాడ్, సహజల్ యోధన్ శాస్త్రి వరంగల్ ఎన్ఐటిలో సీట్లు దక్కించుకున్న సందర్భంగా పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ నగరాలు ,పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ విద్యను అందించడం చాలా గర్వకారణం అన్నారు. పాఠశాల విద్యనంతా గౌతమి విద్యానికేతన్ లో పూర్తిచేసి ఐఐటి ,ఎన్ఐటి లలో సీట్లు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. కరెస్పాండెంట్ అనంతుల మురళీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యాలతో కూడిన విద్యను అందించడమే తమ పాఠశాల ధ్యేయం అన్నారు. నగరాలకు ధీటుగా గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ తరగతులతో విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా గౌతమి విద్యానికేతన్ నిలుస్తుందని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఐఐటీ, ఎన్ఐటీ,నీట్ లక్ష్యంగా విద్య అందిస్తున్నామన్నారు.. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్, శ్యామ్ పాషా, మధు, యాకుబ్ పాషా, సురేష్, ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**▶▶బూత్ ఇన్‌చార్జీల పనితీరును పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కరుణాకర్...**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులకు పట్టణంలోని వివిధ బూత్‌లకు ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా బూత్‌లలో ఇన్‌చార్జీలు నిర్వహిస్తున్న పనితీరును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యతో కలిసి పలువురు బూత్‌లను సందర్శించి, ఇంటింటికీ వెళ్లి చేపడుతున్న సర్వే, ఫారాల సేకరణ, ప్రజలకు అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. బూత్ ఇన్‌చార్జీలతో మాట్లాడి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని, ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను ప్రతి ఇన్‌చార్జి అంకితభావంతో నిర్వహించాలని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి ఇన్‌చార్జి సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు..

# బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట రూరల్ మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన నమిండ్ల కర్ణాకర్ కుమారుడు అయాన్ ఇటీవల అకాల మరణం చెందడంతో, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ గుంటూరుపల్లి గ్రామ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు రూ. 4,000 నగదు సాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ కవిత--స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు శ్రీను, మాజీ ఎంపీటీసీ బండారి శ్రీలత--రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జి, న్యాయవాది మోటూరి రవి, మండల నాయకుడు చుండు ప్రశాంత్, మండల యువజన ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్‌తో పాటు చుండు లక్ష్మయ్య, చుండు వెంకటేశ్వర్లు, చుండు నవీన్, భీమినేని శ్రీకాంత్, చిన్నపెల్లి పూర్ణకుమార్, పెండ్యాల శ్రీనివాస్, కోర్ర వాగ్య, రాంపాక నాగేష్, సదిరం స్వామి, అఖినపెల్లి ఎల్లస్వామి, మేకల పోషాలు, సౌరపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో 20 లక్షల రోడ్డు నిర్మాణ పనులు నైన్ పాక గ్రామ ఎస్సి కాలనీ రోడ్డు నుంచి మొరంచ పోచమ్మ గుడి దగ్గర వరకు సోమవారం రోజున నైన్ పాక సర్పంచ్ నక్క భాస్కర్ యాదవ్ మరియు పంచాయతీరాజ్ ఏఈ అరుణ రోడ్డు పనులు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారులిఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డి రాములు వార్డు సభ్యులు నూక రజిత వీరయ్య పెండేల బిక్షపతీ కోడారీ స్వప్న నైన్ పాక గ్రామ అధ్యక్షులు కంకణాల శంకర్ మాజీ ఎంపీటీసీ కట్టేకోళ్ళ రమేష్ కంచర్ల రాములు యాదండ్ల రాజయ్య మరెల్ల దేవేందర్ రెడ్డి మండ గోపి జంగా కుమార్ మెరుగు ఐలయ్య అందుగుల రాజు ఎల్లబోయిన శివ కుమార్ యాదండ్ల మహేష్ పెద్దమల సాంబయ్య ఈర్ల ఓదెలు పెండేల రాజు ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ కు శాలువాతో సన్మానం



**అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్**

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రెండో వార్డు సభ్యులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ కు శాలువాతో సన్మానం ఈరోజు గణపురం మండల కేంద్రంలోని 1వ వార్డు( పోచమ్మ వాడ) 5వ సెంటర్ అంగన్వాడి టీచర్ గా బాధ్యతలు చేపట్టిన కుక్క మూడు కోమల భర్త బాబు కి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది అంగన్వాడి టీచర్ గా సేవా భావంతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అంగన్వాడి టీచర్ ను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయమ్మ పల్నాటి సరోజన పాషికంటి శైలజ పాల్గొన్నారు

# మొగిలిచర్లలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ



**గీసుకొండ, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్లలో సోమవారం ఇందిర మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం 15వ డివిజన్ అధ్యక్షుడు కందుల అశోక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కందుల అశోక్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు గౌరవం, భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నారని, ఇందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బెజ్జాల కుమారస్వామి, సీనియర్ నాయకులు కుసురి యాదగిరి, బొట్టు శ్రీను, మండ కోదండపాణి, రాజబోయిన రాజేందర్, మండ రాజు, కుసురి రాజు, ఆర్‌పీలు మెరుగు శ్రీలత, తిప్పని ప్రేమలత, దూడే అరుణ, పుచ్చ సుజాతతో పాటు మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి

## కీ. శే.ముద్దసాని దామోదర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి.

- ముద్దసాని 70 వ జయంతి సందర్భంగా ఘనం నివాళులు.,,
- ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు పోలాడి రామారావు.,,



**కమలాపూర్,నేటిధాత్రి:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి, అప్పటి కమలాపూర్ మాజీ శాసన సభ్యులు కీ. శే. ముద్దసాని దామోదర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం అని సీనియర్ నాయకులు, ముద్దసాని వీరాభిమాని రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు.కీ. శే. ముద్దసాని దామోదర్ రెడ్డి 70 వ జయంతి సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ పరిది లోని మానకొండూర్ మండల సరిహద్దులోని ప్రధాన హైవే సదాశివపల్లి కూడలి వద్ద నెలకొల్పిన దామోదర్ రెడ్డి విగ్రహానికి నాయకుల తో కలిసి పోలాడి రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు.రామారావు మాట్లాడుతూ 29ఏళ్లకే ఎమ్మెల్యే గా,30ఏళ్ల కే మంత్రిగా పని చేసిన దామోదర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ మంత్రి వర్గం లో భూగర్బ గనుల శాఖల మంత్రి గా ఆ తర్వాత చంద్రబాబు నాయుడు కాబినెట్ లో ప్రభుత్వ సర్వసుల,సాంకేతిక విద్యా శాఖ,రవాణా శాఖల మంత్రి గా పని చేసి కమలాపూర్ నియోజకవర్గం తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేష సేవలు అందించారన్నారు. నిత్యం సామాన్యులకు, పేద, బడుగు బలహీన వర్గాలకు,రైతులకు, యువతకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా కృషి చేశారాన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే వారన్నారు.కరీంనగర్ జిల్లా టైగర్ గా డేరింగ్, డాషింగ్ డైనమిక్ లీడర్ గా దామన్నగా జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.దామోదర్ రెడ్డి లాంటి నాయకులు నేడు అరుదు అని అన్నారు.ఎందరో సామాన్య కార్యకర్తలను నాయకులు గా ఎమ్మెల్యే లుగా తీర్చి దిద్దిన దామోదర్ రెడ్డి మా అందరికి స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలను పాటిస్తూ ఆయన బాటలో నడవడమే నిజమైన నివాళి అని పోలాడి రామారావు ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తుమల్లేశం,స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్,నాయకులు కొత్తూరు జగన్ గౌడ్,ముద్దసాని కృష్ణారెడ్డి. ఆడెపు కమలాకర్, సింగిరెడ్డి ఎల్లారెడ్డి,బండి నరేష్ కార్పొరేటర్ అజయ్ గౌడ్, కనకం కుమార్, తాళ్లపల్లి అంజయ్య ల తో పాటు ముద్దసాని అభిమానులు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధి బాధితున్ని పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి

### వైద్యులతో మాట్లాడి సహాయం అందిస్తామని హామీ...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణానికి చెందిన సట్ల భిక్షపతి కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. భిక్షపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, కిడ్నీ మార్పిడి చికిత్స కోసం హైదరాబాద్‌లోని వైద్యులతో మాట్లాడి అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, అందుబాటులో ఉన్న వైద్య సహాయాన్ని పొందేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, జూలూరి మనీష్, అచ్చ దయాకర్, కొంకీస విఘ్నేష్, నూనె రంజిత్, బానోత్ రాజేందర్, చిలువేరు అన్వేష్, గోన్యల సందీప్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**జహీరాబాద్, నేటిధాత్రి:** మొగుడంపల్లి మండలం విట్టునాయక్ తాండకు చెందిన శెట్టి రమావత్, సర్జారావు పేట తాండకు చెందిన జాదవ్ మున్నా సింగ్ లు ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శంకర్,బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చందర్ నాయక్,కిషన్,రాము కార్బారి,కీరు సింగ్, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద...



**వరంగల్, నేటిధాత్రి:** వివిధ సమస్యల పట్ల ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కి మొత్తం 192 దరఖాస్తులు వచ్చాయి. అందులో రెవెన్యూ శాఖకు 51, మున్సిపాలిటీ కి 06, హౌసింగ్ శాఖకు 65, డిఆర్డిఓ 18,ఇతర శాఖలకు సంబంధించి 52 దరఖాస్తులు వచ్చాయి.వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు తక్షణమే ఎండార్స్ చేసి సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజావాణికి రెవెన్యూ హౌసింగ్ ,పెన్షన్ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని అట్టి దరఖాస్తులను పరిశీలనాధికారులతో సంబంధిత శాఖలు ఎప్పటికప్పుడు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, డిఆర్డిఓ నాగ పద్మజ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్,సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి స్థానంలో ఆరుతడి పంటలు సాగు చేయాలి




### ఎల్‌నినో ప్రభావంతో రైతులకు వ్యవసాయ శాఖ అవగాహన

**నర్సంపేట, నేటిధాత్రి:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సక్రమంగా కురిసే పరిస్థితులు లేకపోవడంతో వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ మేరకు సోమవారం చంద్రయ్యపల్లి, లక్నేపల్లి, ముత్యాలమ్మ తండా, ద్వారకాపేట గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ద్వారకాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల్లో వరి నాట్లు వేస్తే సాగునీటి కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ప్రత్యామ్నాయంగా జొన్న, అపరాలు తదితర తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. పాకాల ఆయకట్టు పరిధిలో నీటి నిల్వలు లేకపోవడంతో సంగం కాలువ కింద వరి పంట సాగు చేయవద్దని రైతులకు సూచించారు.నర్సంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంధం నరేందర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రైతులు తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్నేపల్లి సర్పంచ్ ఐలోని రజిత, చంద్రయ్యపల్లి సర్పంచ్ అజ్మీరా వస్రం, ముత్యాలమ్మ తండా సర్పంచ్ బానోతు సురేష్, మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు వినయ్‌కర్, సంధ్య, సింధు, అబిద్ హుస్సేన్‌తో పాటు ద్వారకాపేట, సర్వాపూర్, చంద్రయ్యపల్లి, లక్నేపల్లి, ముత్యాలమ్మ తండా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాపై వైసిపి నేతల రాజకీయం

- కాలువలపై మొసలి కన్నీరు కార్చొద్దు
- మాజీమంత్రి పరిటాల సునీత హెచ్చరిక

**శ్రీ సత్యసాయి, నేటిధాత్రి:** సూపర్ ఎల్‌నినో కాలంలో కూడా చాలా చోట్ల నీటి సమస్యలు ఉన్నా.. చెరువులలో నిండుగా నీరు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది అని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. గత ప్రభుత్వంలో గంప మట్టి కూడా ఎత్తివేయని వైసీపీ నాయకులు.. హంద్రీనీవా గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. హంద్రీనీవా ప్రాజెక్టు పొడవునా ఉన్న చెరువులను ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ పేరుతో ఆదివారం ఆ కాలువను వైసీపీ నేతల బృందం పరిశీలించిన విషయం తెలిసిందే. హంద్రీనీవా కాలువల పరిశీలన పేరుతో వైసీపీ నేతల బృందం పర్యటనపై టీడీపీ నేతలు మండిపడు తున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. హంద్రీనీవా లైనింగ్ పనులలో ఎక్కడ నాసిరకం పనులు జరిగాయని, ఏ కాంట్రాక్టర్ చేశాడో చెప్పండని నిలదీశారు. నాసిరకం పనులు చూపితే అదే కాంట్రాక్టర్‌తో పనులను సరిచేయిస్తాం. క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు నీటితో నిండిన చెరువులను చూసి ఆత్మవిమర్శ చేసుకోండని అంటూ ఎమ్మెల్యే హితవు పలికారు. వైసీపీలో రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి లాంటి నేతలు.. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారని తెలిపారు. వైసీపీ.. పార్టీ మనుగడ కోసం పొరుగు జిల్లాల నుంచి నేతలను పిలిపించుకొని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కష్టపడితే పేదరికాన్ని జయించవచ్చు

### తన జీవితమే అందుకు ఉదాహరణ

### మంత్రి నారాయణ వెల్లడి

**నెల్లూరు, నేటిధాత్రి:** చదువుతో పేదరికాన్ని జయించవచ్చని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. తాను ట్యూషన్స్ ప్రారంభించి కష్టపడి ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో షైనింగ్ స్టార్ అవార్డ్స్ – 2026లో మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు, బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే లక్ష్యాన్ని చేరుకోగలరని సూచించారు. యువనేత నారా లోకేశ్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని ఉద్ఘాటించారు. విద్యార్థులు ఈ మార్పులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.తన కష్టంతోనే ఈ స్థాయికి వచ్చానని మంత్రి నారాయణ ప్రస్తావించారు. తాను పదోతరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయ్యానని వెల్లడించారు. పదోతరగతి ఫెయిల్ తనలో పట్టుదల పెంచిందని చెప్పుకొచ్చారు. డిగ్రీ మదేళ్లల్లో యనివర్శిటీ టాపర్‌గా నిలిచానని తెలిపారు. స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని వెల్లడించారు. వీఆర్సీలో పార్టు టైం లెక్చరర్‌గా రూ.40ల జీతానికి పనిచేశానని వివరించారు. మడు నెలలకు గానూ రూ.120ల జీతం ఇస్తే తాను తీసుకోలేదని వెల్లడించారు. ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం ఇచ్చినా తాను రాజీనామా చేశానని ప్రస్తావించారు.

# పెళ్లయిన మూడు నెలలకే యువకుడు ఆత్మహత్య

### భార్య వేధింపులు తట్టుకోలేక బలవన్మరణం

**ఖమ్మం, నేటిధాత్రి:** ఖమ్మం జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మగతనం లేదని నిత్యం భార్య వేధింపులు తట్టుకోలేక ఓ భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెళ్లయిన మడు నెలలకే యువకుడు బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. రఘునాథపాలెం మండలం రాంక్యాతండాకు చెందిన సదర్‌లాల్ (27) తండ్రితో కలిసి మేకల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మే నెలలో హర్యాతండాకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే పెళ్లయిన మడో రోజు నుంచే నీకు మగతనం లేదంటూ భార్య అవమానించడం, మానసికంగా వేధించడం మొదలుపెట్టింది.ఇటీవల సీత్లా పండుగ సందర్భంగా అత్తారింటికి వెళ్తే.. అక్కడ తన కుటుంబసభ్యులతో కలిసి మరోసారి సదర్‌లాల్‌ను భార్య అవమానించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు ఇంటికొచ్చి బాధపడ్డాడు. తర్వాత అక్క దగ్గరకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి.. బయటకు వెళ్లి చనిపోతున్నానని బావకు ఫోన్ చేసి చెప్పాడు. అలాగే అతని లొకేషన్‌ను షేర్ చేశాడు. కంగారుపడిన కుటుంబసభ్యులు వెంటనే వి.వెంకటాయపాలెం కాల్వ దగ్గరకు వెళ్లి చూడగా.. అక్కడ సదర్‌లాల్ బైక్, ఫోన్, కలుపుమందు డబ్బా కనిపించాయి. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కాల్వలో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. అయితే పెళ్లికి ముందే సదరు యువతి మరో వ్యక్తితో ప్రేమలో ఉందని.. పెళ్లయ్యాక కూడా అతనితో సంబంధం కొనసాగిం చేందుకే సదర్‌లాల్‌కు మగతనం లేదని ఆరోపణలు చేసిందని కుటుంబసభ్యులు ఆరోపించారు. యువతి ఆరోపణలతో పంచాయతీ పెడితే.. మెడికల్ టెస్టులు చేయించామని వారు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హరిత హారం అంటేనే మన భవిష్యత్తుకు ప్రాణం.



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల కమల్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ హరిత హారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వారందరికీ చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ తమకు వచ్చిన మొక్కను ఇంటి వద్ద, పొలం వద్ద నాటి పెంచి, పర్యావరణాన్ని కాపాడాలని కోరుతున్నాము. ప్రతి ఇంటికి ఒక మొక్క అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. పెంచే బాధ్యత మనదే. రండి, మన కమల్ పల్లిని పచ్చగా మారుద్దాం.చిన్న సూచన: మొక్కలు ఇచ్చేటప్పుడు "నీరు పోయడం, కంచె వేయడం" గురించి కూడా చెప్తే 90% మొక్కలు బతుకుతాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దన్నారం రాజు, ఉప సర్పంచ్ సాయి కుమార్ ,ఖీూ ఈశ్వరప్ప పాటిల్, తెలుగు పాండు ముదిరాజ్, శివ కుమార్ శ్రీనివాస్, సిద్ధులు , సునీల్, విఠల్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొనారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ బి. హరిసింగ్



**సూర్యాపేట, నేటిధాత్రి:** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ బి హరిసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ. .ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 68 దరఖాస్తులు, డీపీఓ 4, డిడబ్ల్యూఓ 4, డి ఆర్ డి ఓ 3, డి ఇ ఓ 3, మిగిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 106 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి డిఆర్ఓ ప్రేమ్ రాజ్ అధికారులు తదితరులు హాజరైనారు.

# పార్టీ పటిష్టత కోసం సమన్వయంగా పనిచెయ్యాలి

# టౌన్. 2 అధ్యక్షులు రమేష్ రెడ్డి

### విజయవంతంగా ముగిసిన బీజేపీ పట్టణ. 2 కార్యవర్గ సమావేశం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహిరాబాద్: సోమవారం నాడు టౌన్-2 భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి జహీరాబాద్ టౌన్-2 ఇన్‌చార్జి నౌబాద్ జగన్ హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ విస్తరణ, బూత్ కమిటీల పటిష్ఠత, రాబోయే పార్టీ కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జహీరాబాద్ టౌన్-2 అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంతపూర్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి టేకూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శులు ప్రేమ్, పరశురామ్, 10వ వార్డు ఇన్‌చార్జి నందు స్వామితో పాటు టౌన్-2 కార్యవర్గ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతానికి అవసరమైన పలు కీలక నిర్ణయాలు తీసుకొని, రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్ణయించారు.

# 1న మోడీ చేతుల విదుగా భోగాపురంవిమానాశ్రయం ప్రారంభం

- నిర్మాణ పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి ఏర్పాట్లు...
- ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు అని, శ్రీనివాస్....

**విజయనగరం, నేటిధాత్రి:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 1వ తేదీన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఏర్పాట్లను అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అనిత విడియాతో మాట్లాడారు. వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు హోం మంత్రి కీలక సూచనలు చేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతి ప్రతిబింబించేలా జానపద కళారూపాలతో స్వాగత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రధాని పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు హోం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. గత పదేళ్ల వరకు ఒక సాధారణ గ్రామంగా ఉన్న భోగాపురం ఇప్పుడు రూపురేఖలు మారాయి. విమానాశ్రయం ఏర్పాటుతో నేడు ఉత్తరాంధ్ర ప్రగతికి మణిహారం కాబోతోంది. రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన తెదేపా ఈ ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి ప్రతిపాదించింది. అప్పట్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు చొరవ, ఎన్డీయే ప్రభుత్వం అనుమతితో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత అప్పటి వైకాపా ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. 2023 మే 23న ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి విమానాశ్రయం నిర్మాణానికి రెండోసారి శంకుస్థాపన చేశారు. సరిగ్గా ఏడాదికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం.. కేంద్రంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు చేపట్టడంతో ప్రాజెక్టు నిర్మాణం వేగంగా సాగింది. సుమారు రెండున్నరేళ్లలో విమానాశ్రయం నిర్మాణం పూర్తయ్యింది. ఆగస్టు ఒకటిన ప్రధాని నరేంద్ర మోదీ చేతులవిదుగా ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఉత్తరాంధ్ర వాసుల సహా రాష్ట్రంలోని నిరుద్యోగుల ఉపాధికి ఈ ప్రాజెక్టు ఊతమివ్వనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా మడు లక్షల మందికి ఉపాధి కల్పిస్తుందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వివిధ సందర్భాల్లో పేర్కొన్నారు. పర్యాటక రంగంలోనూ వేలాది ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. పారిశ్రామిక, రవాణా రంగాలు భావితరాలకు బంగారు భవిత అందించనున్నాయి. 136 ఎకరాల్లో జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎద్యు సిటీ విమానాశ్రయానికి అనుబంధంగా ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టును ఏడాదిలోపు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇక్కడ పైలట్లు, రక్షణ రంగ నిపుణులను తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి. విమానాశ్రయం సహా ఇతర భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులతో ప్రధానమైన అభివృద్ధి కేంద్రంగా మారనుంది. త్వరలో వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తులు, సముద్ర సంపద, ఔషధాల తయారీ ముడిసరకుల ఎగుమతులు.. ఇక్కడకు అవసరమైన సరకుల దిగుమతులతో రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక, రవాణా కేంద్రంగా అవతరించనుంది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులు, పర్యాటకులతో భారత విమానయాన పరిశ్రమలో కీలక పాత్ర పోషించనుంది. విమానాశ్రయం చుట్టూ ఒక నగరాన్ని నిర్మించే ప్రతిపాదన ఉంది. ఇందులో పారిశ్రామిక మండలం, విమానయాన, విద్య, ఆరోగ్య సంరక్షణ మండలాలు నెలకొల్పాలని యోచిస్తున్నారు. 139 ఎకరాల్లో జీఎంఆర్ టౌన్‌షిప్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పలుమార్లు సందర్శించి పనలును స్వయంగా పర్యవేక్షించారు.

# అంబటి ఆరోపణలు అవాస్తవం

### ఆధారలుంటే చూపాలని ఎమ్మెల్యే మాధవి సవాల్

**గుంటూరు, నేటిధాత్రి:** మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్ చేశారు. ఆధారాలు చూపకపోతే ఆయనపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. సోమవారం గుంటూరు జిల్లాలో మాధవి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విడియాతో మాట్లాడారు. గుంటూరులో మహిళపై జరిగిన ఘటనను రాజకీయ లబ్ది కోసం వాడుకోవడం దుర్మార్గమని మాధవి పేర్కొన్నారు. ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. అంబటి రాంబాబు విడుదల చేసిన వీడియో పూర్తిగా కల్పిత కథనమని చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించామని అన్నారు. మహిళల భద్రత విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి రాజీ ఉండబోదని గల్లా మాధవి స్పష్టం చేశారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

ఆరోగ్య ధాత్రి

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్దకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ళా% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ళా% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# భాస్కర్ హత్య కేసులో నిందితులకు శిక్ష తప్పదు

- భాస్కర్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే
- తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి సందర్శన
- దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ
- బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటామని భరోసా

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వర్ధన్నపేట, నేటిధాత్రి :
మృతుని కుటుంబానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా ఉంటారని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినపల్లి భాస్కర్ ఇటీవల హత్యకు గురికాగా, సోమవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భాస్కర్ హత్యకు గల కారణాలను సమగ్రంగా విచారించి, ఈ ఘటనలో ప్రమేయం ఉన్న దోషులను వెంటనే గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలిచి, న్యాయం జరిగే వరకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం వారి వెన్నంటి ఉంటుందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సీనపల్లి రాజు, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మండల అధ్యక్షుడు పోశాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, సీనియర్ నాయకులు మన్నే బాబురావు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుండగుల దారుణానికి యువకుడు బలి

**ఎన్‌టీఆర్ నగర్ యువకుడి దారుణ హత్య..బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అరూరి**



- పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగుల దారుణానికి బలైన అడుప మహేష్
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత
- పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా



వరంగల్, నేటిధాత్రి:
వర్ధన్నపేట నియోజకవర్గంలోని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన అడుప మహేష్‌పై గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన తీవ్ర విషాదానికి దారితీసింది. తీవ్ర గాయాలపాలైన మహేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నిందితులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
మహేష్ మృతదేహానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ నివాళులర్పించారు. అనంతరం ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆవేదనను తెలుసుకున్నారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ, ఇటువంటి దారుణ ఘటనలు సమాజాన్ని కలవరపరుస్తాయని, నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ఎన్‌టీఆర్ నగర్ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అడుప మహేష్‌కు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**లంచాలకు తావులేకుండా పారదర్శకంగా పనిచేయాలి..**

- ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరాలి..
- అర్హులందరికీ పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేయాలి: ఎమ్మెల్యే నాయిని..



హన్మకొండ, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి కొత్తగా అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు.
సోమవారం హనుమకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్ల వార్డు అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని, ప్రతి లబ్ధిదారునికి అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని ఆదేశించారు.
నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు నిధులు మంజూరులో జాప్యం లేకుండా చూడాలని ,ఇళ్లు నిర్మాణ దశలో సంబధిత లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో నియమ నిబంధనలు తెలియజేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.



అదేవిధంగా రెండో విడతలో మంజూరు కానున్న 2,000 ఇళ్ల కోసం అర్హులైన కుటుంబాలను పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలని సూచించారు. ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత, ఇతర ప్రభావాలకు తావు లేకుండా పూర్తిగా అర్హత ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్పష్టం చేశారు.
ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అప్రూవల్స్‌ను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా ఫైళ్లను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఇందిరమ్మ ఇళ్లతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు విషయంలో కూడా ఎలాంటి రాజీ పడవద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని చేరవేయాలని సూచించారు. ప్రజాసేవలో అధికారులు పారదర్శకత, నిజాయితీతో వ్యవహరించాలని, లంచాలకు, అవినీతికి ఏమాత్రం తావు ఇవ్వకుండా ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి వార్డు అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని, లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మాజీ కార్పొరేటర్ అబూబకర్,డిప్యూటీ కమీషనర్ బిర్రు శ్రీనివాస్,హౌసింగ్ పీడీ సిద్ధార్థ్ నాయక్,స్పెషల్ ఆఫీసర్స్,వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలే రైతుకు లాభాల బాట



**ఎల్‌నీనో ప్రభావంపై నల్లబెల్లిలో రైతులకు అవగాహన కార్యక్రమం**

- చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని పిలుపు
- తక్కువ నీటితో అధిక ఆదాయం సాధ్యమని సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ సూచన



వర్ధన్నపేట, నేటిధాత్రి:
ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా మారుతున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో రైతులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి, తక్కువ నీటితో సాగయ్యే పంటల ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జొన్నలు, సజ్జలు, రాగులు, పెసర్లు, కందులు వంటి చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగు ద్వారా తక్కువ నీటితోనే మంచి దిగుబడితో పాటు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లో వరి సాగుపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం రైతులకు ఆర్థికంగా మేలు చేస్తుందన్నారు.
ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై కూడా రైతులు అవగాహన పెంపొందించుకుని, ఖర్చు తగ్గించి లాభాలు పెంచుకునే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వ్యవసాయ శాఖ ఏఈఓ శిరీష, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల జోలికొస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు: కవిత

- ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో గోల్‌మాల్ జరిగిందని విమర్శ
- యూనిఫాంలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనంపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ నేత



హైదరాబాద్, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పూర్తిగా ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల జోలికి వస్తే ప్రజలే ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.
సోమవారం ఆమె మాట్లాడుతూ, విద్యా కమిషన్ నివేదిక పేరుతో రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను నాలుగు వేలకే పరిమితం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. దీనిని తెలంగాణ రక్షణ సేన మొదటి నుంచే వ్యతిరేకిస్తోందని తెలిపారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లపై విమర్శలు**

'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' పేరుతో ఒక్కో పాఠశాలకు రూ.146 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారని, మొత్తం 72 పాఠశాలల నిర్మాణానికి దాదాపు రూ.11 వేల కోట్లు వెచ్చించనున్నట్లు ప్రభుత్వం చెబుతోందని కవిత పేర్కొన్నారు. అయితే ఈ పనుల్లో సగానికి పైగా రెండు సంస్థలైన మేఘా, కేఎంవీలకే కేటాయించారని ఆరోపించారు.
ఆ సంస్థలు ఐదు శాతం అదనపు కోట్ చేయడంతో ప్రభుత్వంపై రూ.600 కోట్లకు పైగా అదనపు భారం పడుతోందని అన్నారు. టెండర్లలో పారదర్శకత పాటించలేదని, దీనిపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**'గ్రామాల్లోకి కార్పొరేట్ విద్యకు రెడ్ కార్పెట్'**

ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరుస్తూ గ్రామాల్లోకి కార్పొరేట్ విద్యాసంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని కవిత ఆరోపించారు. బడ్జెట్ పాఠశాలలకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా విడుదల చేయడం లేదని విమర్శించారు.
రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో పాఠశాలలు ఏర్పాటు చేస్తే విద్యార్థుల రాకపోకల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాల్సి వస్తుందని, ఆ కాంట్రాక్టులు కూడా అదే సంస్థలకు అప్పగించే అవకాశం ఉందని అన్నారు.

**టీచర్లు, విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన**

ప్రభుత్వ పాఠశాలలను తగ్గిస్తే ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితి ఏమవుతుందని కవిత ప్రశ్నించారు. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపడతారా లేదా అన్న అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.
స్కూళ్లు ప్రారంభమై నెల రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు అందలేదని, ప్రకటించిన అల్పాహార పథకం కూడా అమలు కావడం లేదని ఆరోపించారు. మధ్యాహ్న భోజనంలో ఇచ్చే గుడ్డుకు ప్రభుత్వం రూ.6 మాత్రమే చెల్లిస్తోందని, మార్కెట్‌లో గుడ్డు ధర రూ.8 ఉన్నందున ఆ మొత్తాన్ని పెంచి వారంలో ఐదు రోజులు గుడ్డు అందించాలని కోరారు.

**'గ్రామాల్లోనే ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి'**

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో దూర ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేస్తే ముఖ్యంగా బాలికల చదువుకు ఇబ్బందులు ఎదురవుతాయని కవిత అన్నారు. గ్రామాలకు దగ్గరలోనే ప్రభుత్వ పాఠశాలలు కొనసాగాలని, గ్రామ సర్పంచ్‌లు ఈ అంశంపై పోరాడాలని పిలుపునిచ్చారు.
ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నాలను తెలంగాణ రక్షణ సేన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని కవిత స్పష్టం చేశారు.

# జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధుల భేటీ

- పరీక్షల నిర్వహణలో లోపాలపై వినతిపత్రం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై పట్టువిడవని సీజేపీ
- దీక్ష విరమించిన సోనమ్ వాంగ్‌చుక్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నీట్‌తో పాటు ఇతర జాతీయ ప్రవేశ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాను సోమవారం కలిశారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు.
సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా సుమారు పది నిమిషాల పాటు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. తమ డిమాండ్లను పరిశీలించి ప్రభుత్వంలోని సంబంధిత స్థాయిలో చర్చిస్తామని నడ్డా హామీ ఇచ్చినట్లు సౌరవ్ దాస్ తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువడలేదని, డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
జేపీ నడ్డాకు సమర్పించిన వినతిపత్రంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై సీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. నీట్ యూజీ–2026 ప్రశ్నపత్రం లీక్‌తో పాటు ఇతర పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలకు మంత్రి బాధ్యత వహించాలని పేర్కొంది. సీబీఎస్ఈ 12వ తరగతి పోర్టల్ సమస్యలు, సీయూఈటీ పరీక్షల్లో జాప్యం వంటి పరిణామాలు కూడా నిర్వహణ వైఫల్యాలేనని ఆరోపించింది. పరీక్షల వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొంది.
ఇదిలా ఉండగా, ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం జేపీ నడ్డాతో సీజేపీ ప్రతినిధుల సమావేశం అనంతరం ఆయన దీక్షను ముగించినట్లు ప్రకటించారు. దీంతో గత 23 రోజులుగా కొనసాగుతున్న ఆయన నిరాహార దీక్ష ముగిసింది.
నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యావ్యవస్థలోని లోపాలపై నిరసనగా జూన్ 28న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష ప్రారంభించారు. అనంతరం ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయనను అక్కడి నుంచి సఫ్దర్‌జంగ్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో కూడా ఆయన నిరాహార దీక్షను కొనసాగించారు.
సోనమ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. జూలై 20న సీజేపీ చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి కూడా ఆయన మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999